# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ | పేజీలు : 8 | సంపుటి : 13 - సంచిక 175 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | బుధవారం 06- 11 - 2024 | వెల–2


**ఆల్ ఇండియా డాన్స్ పోటీల్లో పుణ్యకీర్తి ప్రతిభ**







## అనంతపురంలో
## ఘనంగా ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్

అనంతపురం. నవంబర్ 05 పల్లె వెలుగు న్యూస్

వివరాలు 2లో

**-ముఖ్య అతిథులుగా గౌరవ రాష్ట్ర హోంశాఖామాత్యులు, గౌరవ రాష్ట్ర డిజిపిలు**

## పోలీసులు మెత్తబడ్డారు..
## ఇది జగన్ సర్కార్ కాదు



పల్నాడు పల్లె వెలుగు న్యూస్

వివరాలు 2లో

- పల్నాడు జిల్లా మాచవరం మండలంలో సరస్వతి పవర్ సంస్థకు భూములు
- నిబంధనల ఉల్లంఘన జరిగిందా, లేదా అనేది నిర్ధారించనున్న పవన్
- రైతులతో మాట్లాడనున్న డిప్యూటీ సీఎం

ఏపీ మాజీ సీఎం జగన్ కు సంబంధించిన సరస్వతి పవర్ పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన కామెంట్స్ చేశారు. ఈ రోజు పల్నాడు జిల్లాలోని మాచవరం మండలం వేమవరం, చెన్నాయపాలెంలో సరస్వతి పవర్ భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యాజమాన్యం 1384 ఎకరాల భూముని కొన్నట్లు చెప్పారు. అందులో 24 ఎకరాల అసైన్డ్ భూమి ఉందన్నారు. బాంబులేసి భయపెట్టి రైతుల నుంచి భూములు తీసుకున్నారని ఆరోపించారు. ఇలాగే వదిలేస్తే పేట్రేగి పోతారన్నారు.

### మండలానికో ఇంటర్ కళాశాల ఏర్పాటు: మంత్రి నారా లోకేశ్

- ఇంటర్ విద్యపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష
- ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉండాలన్న మంత్రి
- ఉత్తీర్ణత శాతం పెంపునకు చర్యలు తీసుకోవాలని సూచన
- పారదర్శకంగా, పకడ్బందీగా మెగా డీఎస్సీకి ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు

7లో






అమరావతి పల్లె వెలుగు న్యూస్

## చంద్రబాబు ప్లాన్ అదుర్స్
## ఏపీకి నెదర్లాండ్ సిస్టమ్..

రాష్ట్రంలో వరద సమస్యను ఎదుర్కోవడానికి చంద్రబాబు సర్కార్ నెదర్లాండ్స్ గ్రావిటీ కెనాల్ సిస్టమ్ ను తీసుకురానుంది. ఇందుకోసం అమరావతిలోని పలు ప్రాంతాల్లో 217 కి.మీ మేర రిజర్వాయర్లు నిర్మిస్తున్నారు. వరదల సమయంలో నీటిని బయటకు పంపడానికి ఇది వీలు కల్పిస్తుంది.

వివరాలు 2లో

### రేషన్ కార్డుదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

- వచ్చే ఏడాది జనవరి నుంచి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని వెల్లడి
- సన్నధాన్యంపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని వ్యాఖ్య
- ధాన్యం సేకరణను విజయవంతం చేయాలని పిలుపు

తెలంగాణ పల్లె వెలుగు న్యూస్




### రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడమే మా కర్తవ్యం: రేవంత్ రెడ్డి

- కులగణన సర్వేను తమ ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్న సీఎం
- కులగణనను మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలనేది రాహుల్ ఆలోచన అని వెల్లడి
- 2025 జనగణనలో ఈ కులగణనను పరిగణలోకి తీసుకోవాలన్న సీఎం

7లో

తెలంగాణ పల్లె వెలుగు న్యూస్



### జగన్‌కు చంద్రబాబు మరో బిగ్ షాక్..
## టీడీపీలో చేరిన కుప్పం



చిత్తూరుపల్లె వెలుగు న్యూస్

చిత్తూరు జిల్లా కుప్పంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. అమరావతిలో చంద్రబాబును కలిసి టీడీపీలో చేరారు. సుధీర్ కు పసుపు కండువా కప్పి చంద్రబాబు టీడీపీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ పదవులకు సుధీర్ రాజీనామా చేశారు. గత జగన్ సర్కార్ చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. 2021 నవంబర్ లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి కుప్పంను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేశారు.

**కుప్పం మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్న వైసీపీ**

దీంతో మొత్తం 25 కౌన్సిలర్ స్థానాలకు గానూ వైసీపీ 19 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. ఆ ఉత్సాహం టార్గెట్ కుప్పం అసెంబ్లీగా వైసీపీ పని చేసింది. వై నాట్ కుప్పం అని ఆ పార్టీ అధినేత జగన్ సైతం అనేక సార్లు మీటింగ్ లలో ప్రకటించారు. కుప్పం ఇన్చార్జి భరత్ కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది.

-మిగతా8లో

## అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ట్రంప్, జో బైడెన్ ప్రత్యేక పోస్టులు

- ఈరోజే అమెరికా అధ్యక్ష ఎన్నికలు
- ఇప్పటికే ముందస్తు ఓటింగ్‌లో పాల్గొన్న 7.5కోట్ల మంది అమెరికన్లు
- ఓటర్లను ఉద్దేశిస్తూ ట్రంప్, బైడెన్ సోషల్ మీడియా వేదికగా పోస్టులు
- ఓటర్లందరూ తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపు

వివరాలు 8లో




### పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారు




- నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు జరగనున్న సమావేశాలు
- పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటన

7లో

# పోలవరం నిర్వాసితుల పునరావాసం మాటేమిటి?



ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు గురించి వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి తాజాగా పదే పదే అబద్ధాలు చెప్పడంతో ఆయనకు జవాబు కూడా తరచూ చెప్పడం ఎబ్బెట్టుగా వుంది. ఇందులో రెండు మూడు అంశాలు పరిశీలించాలి.

టీడీపీ, వైసీపీ హయాముల్లో ఎంతెంత మేర పనులు జరిగాయి? జగన్మోహన్‌రెడ్డి చెబుతున్నదానిలో వాస్తవమెంత? అయిదేళ్ల కాలం అధికారంలో వున్న జగన్మోహన్‌రెడ్డి ప్రాజెక్టు సమగ్ర రెండవ డీపీఆర్ కేంద్రం వద్ద ఆమోదం పోందేందుకు చేసిన కృషి ఏమిటి?

ప్రస్తుతం మరుగున పడిన పోలవరం ప్రాజెక్టు తొలి దశ అంశం తెర మీదకు తెచ్చిన జగన్మోహన్‌రెడ్డి గతంలో ప్రాజెక్టు భవిష్యత్తును ఐసీయూలోకి నెట్టడం నిజం కాదా? వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు దీటైన సమాధానం చెప్పారు. మరో వేపు ఆంధ్రప్రదేశ్‌కు చేయవలసిన ద్రోహం చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమాషా చూస్తోంది. పోలవరం ప్రాజెక్టు పూర్వాపరాల్లోకెళ్లి అధికారిక గణాంకాలు పరిశీలిస్తే ఆసక్తికరమైన అంశాలు దృగ్గోచరమౌతాయి. గత టీడీపీ హయాంలోనే పోలవరం ప్రాజెక్టు రెండవ డీపీఆర్ ఆమోదానికి తీవ్ర కృషి జరిగింది. 2019 ఫిబ్రవరిలో కేంద్ర జల వనరుల శాఖకు చెందిన సాంకేతిక సలహా మండలి 2017%-%18 షెడ్యూల్ రేట్ల ప్రకారం తీవ్ర కసరత్తు అనంతరం 55,548.83 కోట్ల రూపాయలకు రెండవ డీపీఆర్‌కు ఆమోదం తెలిపింది. ఇందులో భూసేకరణ పునరావాసం కిందనే 33,868.23 కోట్లుగా నిర్ధారించింది. ఈ లోపు ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడంలో ఫైలు మూలనపడింది.

2019లో అధికారం చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి కేంద్ర జల వనరుల శాఖ చెబుతున్నా వినకుండా కాంట్రాక్టరు మార్పుతో సంవత్సర కాలం గడచిపోయి రెండవ డీపీఆర్ గురించి పట్టించుకున్నవారే లేకపోయారు. ఈ సమయంలో జరిగిన కాలయాపనతో జగన్మోహన్‌రెడ్డి పోలవరం ప్రాజెక్టు భవిష్యత్తుపై తొలి దెబ్బ కొట్టారు. ప్రాజెక్టు నిర్మాణానికి జగన్మోహన్‌రెడ్డి తట్టాబుట్టా సర్దుకున్న తర్వాత 2020లో గాని కేంద్ర జల వనరుల శాఖలో కదలిక రాలేదు. 2020లో సమావేశమైన రివైజ్డ్ కాస్ట్ అంచనాల కమిటీ సాంకేతిక సలహా మండలి ప్రతిపాదించిన రెండవ డీపీఆర్‌ను తగ్గించింది. 2017%-%18 షెడ్యూల్ రేట్ల ప్రకారం ప్రాజెక్టు రెండవ డీపీఆర్ 47,785.24 కోట్ల రూపాయలకు కుదించింది. భూ సేకరణ పునరావాసం కలుపుకొని సాగునీటి వ్యయం 35,988.16. కోట్లుగా తేల్చింది. అంతవరకైతే ఫర్వాలేదు. 2013%-%14లో కేంద్ర మంత్రి వర్గం ఆమోదించిందని 2013%-%14 షెడ్యూల్ రేట్లతో మరో డీపీఆర్ ఆమోదించింది. ఈ డీపీఆర్ మేరకు ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 29,027.00 కోట్లుగానూ ఇందులో సాగునీటి వ్యయం 20,398.81 కోట్లుగా తేల్చి కేంద్ర ఆర్థిక శాఖకు పంపింది. ఇక్కడ దుర్మార్గమేమంటే 2019లో సాంకేతిక సలహా మండలి రెండవ డీపీఆర్ ఆమోదించిన సమయంలో కేంద్ర మంత్రివర్గం ఆమోదించినదనే అంశం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాచిపెట్టింది. ఇందుకు కారణం లేకపోలేదు. కొద్ది నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు జరగనున్నందున ఈ విషయం బయట పడితే వ్యతిరేకత వస్తుందని ఈ ద్రోహానికి కేంద్రం తలపడింది. కాగా పార్లమెంటు ఆమోదించిన రాష్ట్ర విభజన చట్టం ద్వారా పోలవరం జాతీయ ప్రాజెక్టుగా పరిగణింపబడుతోంది.

కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన నిధులతో పోలవరం ప్రాజెక్టు నిర్మించవలసి వుంది. ఇందులో శషబిషలు ఏ మాత్రం లేవు. కాని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ దురాగతానికి తలపడింది. ఇదిలా వుండగా తనకు 25 మంది పార్లమెంటు సభ్యులను గెలిపించి ఇస్తే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని చెప్పి అధికారానికి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ఏనాడూ చట్టబద్ధత గల పోలవరం ప్రాజెక్టుకు జరిగిన ఈ దురాగతం గురించి కేంద్రాన్ని నిలదీసిన సందర్భం లేదు. 2013%-%14 షెడ్యూల్ రేట్లతోనా? లేక 2017%-%18 షెడ్యూల్ రేట్లతోనా? అనే చర్చ తుదకు పార్లమెంటులో కూడా జరిగిన అంశం అందరికీ తెలుసు. ఈ అయిదేళ్ల కాలంలో తేల్చుకోకపోవడం జగన్మోహన్‌రెడ్డి వైఫల్యమైతే కేంద్రం తొలి నుండి పక్షపాత ధోరణితో ఆంధ్రప్రదేశ్‌ను శంకరగిరి మాన్యాలు పట్టించింది. ఈ జంఝాటకంలో నాలుగేళ్లు గడచిపోయిన తర్వాత తిరిగి ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం రెండూ కూడా తొలి దశ అనే విధానాన్ని తెర మీదకు తెచ్చాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఏదో కార్యక్రమం పెట్టుకొని నీతి ఆయోగ్ సభ్యులు ఒకరు వచ్చిన సందర్భంగా జగన్మోహన్‌రెడ్డిని కలిసిన విషయం చాలా మందికి గుర్తు వుంటుంది. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించమని ఆ సభ్యులు జగన్మోహన్‌రెడ్డిని కోరినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత తొలిదశ పురుడు పోసుకొన్నది. తదుపరి జరిగిన సంఘటనలు కూడా మరింత ఆసక్తికరంగా వున్నాయి.

తన హయాంలో జరిగిన ప్రాజెక్టు పురోగతిపై జగన్మోహన్‌రెడ్డి తరచూ అబద్ధాలు చెబుతున్నారు. 2019లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత రాష్ట్ర జల వనరుల శాఖ సమగ్ర నివేదిక సమర్పించింది. అందులో పోలవరం ప్రాజెక్టులో అప్పటి వరకు జరిగిన పురోగతి ఇలా వుంది. పోలవరం ప్రాజెక్టు హెడ్‌వర్క్స 64.08 శాతం పూర్తయినట్లు పేర్కొన్నారు. ఇది రికార్డు రూపంలో వుంది. కాగా పది వేల కోట్ల రూపాయల అడ్‌హాక్ ఇస్తే 41.15 ఎత్తుతో ప్రాజెక్టు తొలిదశ నిర్మాణం పూర్తి చేస్తానని కేంద్ర జల వనరుల శాఖకు 2022 జూలై 19వ తేదీ సమర్పించిన నివేదికలో ప్రాజెక్టు హెడ్‌వర్క్స 69.79 మాత్రమే పూర్తయినట్లు పేర్కొన్నారు. అంటే జగన్మోహన్‌రెడ్డి హయాంలో పోలవరం ప్రాజెక్టు పురోగతి ఇంచుమించు ఎవరైనా అంచనా వేసుకోగలరు. ఈ సందర్భంలోనే తొలిదశ డీపీఆర్ మొత్తం 36,448.83 కోట్లకు అంగీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రాతపూర్వకంగా విజ్ఞప్తి చేసిన అంశం రికార్డుల్లో వుంది. ఈ లేఖపైననే కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శితోనూ ఒకటి రెండు సమావేశాలు ప్రాజెక్టు అథారిటీతో పలు సమావేశాలు జరిగాయి. అంతిమంగా కేంద్ర ప్రభుత్వం తొలిదశ ఆమోదిస్తున్నట్లు జగన్మోహన్‌రెడ్డి హయాంలో ప్రకటన వెలువడింది. పైగా హెడ్‌వర్క్స పద్దు కింద మూడువేల కోట్ల రూపాయలు కోత పెట్టారని అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఇవన్నీ జగన్మోహన్‌రెడ్డి గంప కింద మూసిపెడితే దాగేటివి కాదు.

అయితే ప్రాజెక్టు అథారిటీ కేంద్ర జల సంఘం మాత్రం ఈ మొత్తానికి కోత పెట్టి రూ. 31,625.38 కోట్లకు కోత పెట్టింది. తిరిగి ఏ పద్దులు తగ్గించారో గాని 30 వేల కోట్లకే తొలి డీపీఆర్ అధికారయుతంగా ఆమోదించారు. కాని ఇక్కడ మరో మెలిక వుంది. ప్రాజెక్టు ఎన్ని దశలుగా నిర్మించినా ఎవరికీ అభ్యంతరం లేదు. మున్ముందు కేంద్రం ఏదైనా పేచీ పెట్టకుండా ఇప్పుడే ప్రాజెక్టు సమగ్ర డీపీఆర్ కేంద్రం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం పొందాలి. ఎందుకంటే పోలవరం ప్రాజెక్టు హెడ్‌వర్క్స 45.72 మీటర్ల ఎత్తుకు నిర్మించడం కష్టం కాకపోవచ్చు. ప్రధాన సమస్య నిర్వాసితుల పునరావాసానికి దాదాపు ముప్పయి వేల కోట్ల రూపాయలు కావాలి. ఈ లోపు చాలా కుటుంబాలు వేరుపడి తమకూ నష్టపరిహారం డిమాండ్ చేసే అవకాశం వుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తరచూ పోలవరం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అంటుంటారు. పోలవరం ప్రాజెక్టును జీవనాడి చేయాలంటే ఎంత త్వరగా సమగ్ర డీపీఆర్ ఆమోదం పొందుతారో అనే దానిపైన ఆధారపడి ఉంటుంది. పైగా మొదటి నుంచీ ప్రధానమంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్ యెడల సామరస్యంగా లేరు. రాజకీయ ప్రయోజనం లేనిదే నిధులు ధారాళంగా ఇవ్వరు. తొలి దశ పనులు జరిగే సమయంలోనే మరోవేపు సమగ్ర డీపీఆర్ ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వానికి సాంకేతికంగా ఏలాంటి ఇబ్బంది లేదు. ప్రస్తుతం దేశంలో రాజకీయ అనిశ్చిత పరిస్థితి నెలకొని వుంది. తొలి దశ పనులు సాగిస్తూ అదే సమయంలో సమగ్ర డీపీఆర్ ఆమోదం పొందగలిగితే పోలవరం ప్రాజెక్టు అంశంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు యాభై శాతం విజయం సాధించినట్లే.

# అనంతపురంలో ఘనంగా ప్రాబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్



అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 12 మంది ప్రాబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖామాత్యులు వంగలపూడి అనిత , రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రాబేషనరీ డీఎస్పీలకు దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర హోంశాఖామాత్యుల మాట్లాడుతూ ప్రాబేషనరీ డిఎస్పీల పాసింగ్ అవుట్ పెరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరైనందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ అవకాశాన్ని కల్పించి ఇందులో భాగస్వామ్యం చేసిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు. ఇన్ని రోజులు కష్టపడి మీ కలలు, మీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి విధుల్లో చేరబోతున్న నూతన డిఎస్పీలందరికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. దేశ రక్షణ... రాష్ట్ర ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడటానికి ఈ వృత్తిని ఎంచుకోవడం హర్షణీయం. పోలీసు ఉద్యోగం మిగతా ఉద్యోగాల వంటిది కాదు. ఇందులో మీరు 24/7 విధులలో ఉంటారు. నిజాయితీ, నిష్పక్షపాతం, బాధితులపట్ల సానుభూతి, విధిపట్ల నిబద్ధతలను కలిగి ఉండాలి. సమాజాన్ని సుస్థిరంగా ఉంచి శాంతిభద్రతలు కాపాడే కీలక బాధ్యతలు కలిగి ఉంటారు. ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా, నేరం జరిగినా వెంటనే స్పందించి పరిష్కారం చూపే పోలీసు వ్యవస్థను అందరూ గౌరవించాలి. ప్రజల సేవ చేయడం కోసం మిమ్మల్ని పోలీసుశాఖకు పంపిన తల్లిదండ్రులను అభినందిస్తున్నాను. పోలీసుశాఖకు అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. పోలీసుల గౌరవం పెంచేదిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పించారు. గత ఐదేళ్లలో పోలీసుశాఖ నిర్వీర్యమయ్యింది. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ టూల్స్ కు కూడా డబ్బు ఇవ్వలేదు. కనీసం అప్పాను నిర్మించలేని దుస్థితి. గ్రేహౌండ్స్ కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం సంపూర్తిగా నిధులు ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం రూ 9 కోట్లుకు యు.సి.సి ఇవ్వకపోవడం వల్ల 200 కోట్లు ఆగిపోయి పెండింగులో పడ్డాయి. ప్రస్తుతం పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాలి. రాష్ట్రంలో ఎక్కడైనా మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరిగితే సీఎం ఆయా జిల్లాల ఎస్పీలతో మాట్లాడి అప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తున్నారంటే ఈ ప్రభుత్వానికి మహిళల, చిన్నారుల రక్షణపై ఉన్న చిత్తశుద్ధి అవగతమవుతోంది. 2014-19 మధ్య కాలంలో మా ప్రభుత్వం సుమారు రూ. 600 కోట్లు పోలీసు సంక్షేమం, సౌకర్యాల కల్పనకు కేటాయించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వానికి అనేక సవాళ్లు ఉన్నాయి. పోలీసు స్టేషన్ల నిర్మాణం, ఆధునీకరణలు చేయాల్సి ఉంది. అంతేకాకుండా పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాలి. ఆయుధాలు ఇవ్వడమో వాహనాలు ఇవ్వడమో కాదు పటిష్టమంటే పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వడమే. ప్రతీ జిల్లాలోను సైబర్ స్టేషన్ ఏర్పాటు చేశాం. గంజాయి మత్తులో, రాజకీయ ముసుగులో ఎంతో మంది నేరాలకు ఒడిగడుతున్నారు. టెక్నాలజీని ఉపయోగించి నేరాల కట్టడి కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. పోలీసు ప్రతిష్ట పెంపొందేలా పని చేయాలి. గౌరవం పెరగాలి. ఇటీవల విజయవాడలో వచ్చిన వరదల్లో కానిస్టేబుల్ నుండీ డీజీపి వరకు రంగంలోకి దిగి బాధిత ప్రజలకు సేవలు అందించడం అమోఘం. నిష్పక్షపాతంగా, నిజాయితీగా పనిచేద్దాం. మహిళలు, చిన్నారుల రక్షణ విషయంలో రాజీపడకండి. బాధ్యతగా వ్యవహరించి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు మాట్లాడుతూ ప్రాబేషనరీ డీఎస్పీలకు ఈరోజు మరుపు రానిది. పాసింగ్ అవుట్ పరేడ్ అనేది ముఖ్యమైన ఘట్టం. శిక్షణ పూర్తీ చేసుకుని సమాజంలోకి అడుగిడుతున్నారు. కానిస్టేబుల్ నుండీ సి.ఐ ల వరకు మీరు విధులు నిర్వర్తించాల్సి ఉంది. దశల వారీగా నిర్వర్తించే ప్రాబేషనరీ విధుల సందర్భంగా కింది స్థాయి సిబ్బంది నుండీ అధికారుల వరకు ఉన్న సాధక బాధకాలు అవగతమవుతాయి. అంతేకాకుండా చట్టాల పట్ల ౕసమగ్ర అవగాహన కల్గుతుంది. ఈరోజు ప్రతిజ్ఞ చేసిన విషయాలలో నిష్పక్షపాతంగా, నిర్భయంగా మరియు రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తామని ప్రమాణం చేశారు. ఈరోజు నుండీ పదవీ విరమణ పొందే వరకు ఈ ప్రతిజ్ఞలోని అంశాలను మరువకూడదు. మానవ హక్కులను కాపాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలకు అనుగుణంగా పని చేయడాన్ని ఎప్పుడు మరువకూడదు. దుష్ట శిక్షణ... శిష్ట రక్షణ రెండూ కీలకమే. రెండూ పక్కాగా చేయాలి. అందునా చట్టపరంగా పని చేయాలి. పోలీసు సేవలు అవసరమైన వారి పట్ల మరింత సానుభూతితో ఉండాలి. మారుతున్న నేరాలకు అనుగుణంగా మనము అప్ డేట్ అయ్యి వాటిని ఛేదించాలి. ప్రస్తుతం సైబర్ నేరాలు విస్తృతమయ్యాయి. ఈ నేరాలకు కారణాలేవైనా కట్టడి కోసం ప్రతీ జిల్లాలోను సైబర్ స్టేషన్ ఏర్పాటు చేసేలా సీఎం గారు సూత్రప్రాయంగా అంగీకరించారు. రాబోవు రోజుల్లో అవి రానున్నాయి. సైబర్ ఫోరెన్సిక్ విషయంలో కొత్త టూల్స్ కొనుగోలు చేసే ప్లానింగ్ లో ఉన్నాము. పెరుగుతున్న వైట్ కాలర్ క్రైం, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, నార్కోటిక్స్ ల కట్టడి కోసం మంత్రులతో సబ్ కమిటీ ఏర్పాటు చేయబోతున్నాము. మానసికంగా వేదనకు గురిచేసే సోషల్ మీడియా క్రైం నియంత్రణకు తగు చర్యలు చేపట్టబోతున్నాం. మహిళలు, చిన్నారులు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నాము. సైంటిఫిక్ ఎయిడ్స్ లను వినియోగించి కేసుల దర్యాప్తుల్లో నాణ్యతను పెంచి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేస్తున్నాము. ముఖ్యంగా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండటం, చివరి వరకు నిజాయితీగా, అంకితభావంతో పారదర్శకంగా విధులు నిర్వర్తించడం ప్రతీ పోలీసుకు ముఖ్యమని డిజిపీ గారు పేర్కొన్నారు.అనంతరం ...శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాలలో రాణించిన, ప్రతిభ కనపరిచిన, ప్రొబేషనరీ డీఎస్పీలకు రాష్ట్ర హోంశాఖామాత్యుల చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అనంతపురం పిటిసి ప్రిన్సిపాల్ ఐజీపి వెంకట్రామిరెడ్డి , రాష్ట్ర పోలీసు శాంతిభద్రతల విభాగం ఐజిపి సి.హెచ్ శ్రీకాంత్, అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి , అనంతపురం ఉమ్మడి జిల్లాల ఎస్పీలు

పి.జగదీష్ , వి.రత్న , అనంతపురం ఎం.పి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునిత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కాలువ శ్రీనివాస్, జె.సి.అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణి, ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి, మాజీ మంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి, జడ్పీ ఛేర్మన్ గిరిజమ్మ, అనంతపురం నగర మేయర్ వసీం, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, పలువురు సి.ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, ప్రొబేషనరీ డీఎస్పీల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






# పోలీసులు మెత్తబడ్డారు.. ఇది జగన్ సర్కార్ కాదు..

రైతులకు అండగా ఉండటానికి తాను ఇక్కడికి వచ్చానన్నారు. ఇక్కడికి ఫ్యాక్టరీ రాలేదు కానీ.. అన్నాచెల్లెళ్లు కొట్టుకున్నారన్నారు.

అటవీ భూములను రెవెన్యూ భూములుగా మార్చి తీసేసుకున్నారన్నారు. మరి ఫ్యాక్టరీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు.

**యాభై ఏళ్లకు ఒకేసారి లీజు..**

జగన్ సీఎంగా ఉన్నప్పుడు యాభై ఏళ్ళకు లీజు తీసుకున్నారన్నారు. ఉపాధి అవకాశాలు ఇస్తే సంతోషమన్నారు. సహజ వనరులు ఒకరి సొంతం కాదన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతిలివ్వరని క్యాప్టివ్ పవర్ గా అనుమతి తీసుకున్నారన్నారు. పొల్యూషన్ బోర్డు అనుమతి తీసుకోలేదన్నారు. 700 ఎకరాల భూమి మాచవరం, దాచేపల్లి మండలాల్లో స్వంత ఫ్యాక్టరీ కోసం తీసుకున్నారన్నారు. రైతులకు, వారి పిల్లలకు ఉద్యోలిస్తామని భూములు తీసుకున్నారన్నారు. ఇది రాష్ట్ర సమస్య అని అన్నారు. గతంలో పెట్రోల్ బాంబులు, నాటు బాంబులు వేసి భయపెట్టారని ఆరోపించారు.

సరస్వతి కంపెనీకి భూములు ఇచ్చిన రైతులకు న్యాయం జరగలేదన్నారు. గత ప్రభుత్వం ఇప్పుడున్న యువతను భయపెట్టిందన్నారు. పోలీసులు భయపడ్డారు.. లేదంటే మెత్తబడ్డారన్నారు. రౌడీయిజాన్ని అరికట్టాలన్నారు. కొందరు ఇంకా వైసీపీ ప్రభుత్వం ఉన్నట్లు భావిస్తున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ ఎంత బలంగా ఉందో చేసి చూపిస్తామన్నారు. 700 ఎకరాలకు సరిపోయేంత నీళ్ళు తీసేసుకున్నారన్నారు. ఈ విషయంపై తాను కేబినెట్లో కూడా చర్చిస్తానన్నారు. ప్రజలపై బాంబుల దాడి చేస్తే చూస్తూ ఊరుకోవద్దని ఎస్పీకి చెబుతున్నానన్నారు.

# చంద్రబాబు ప్లాన్ అదుర్స్..ఏపీకి నెదర్లాండ్స్ సిస్టమ్

రాష్ట్రంలో ఇటీవల వారానికి పైగా కురిసిన భారీ వర్షానికి రాజధాని అమరావతి అతలాకుతలం అయింది. దీని కారణంగా బుడమేరు వాగు కట్ట తెగి పొంగిపొర్లింది. దీంతో విజయవాడలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమైయ్యాయి. ఎంతో మంది నిరాశ్రయులయ్యారు. మరెన్నో జీవులు నీటిలో కొట్టుకుపోయాయి. తిండి తిప్పలు లేక ఎందరో విలవిలలాడారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరదల సమయంలో లోతట్టు ప్రాంతాలు మునిగిపోకుండా సీఎం చంద్రబాబు నాయుడు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే సరికొత్త ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టబోతున్నారు.

ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సిఆర్‌డిఎ) రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించి సోమవారం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో వరద సమస్యను ఎదుర్కోవడానికి నెదర్లాండ్స్ గ్రావిటీ కెనాల్ సిస్టమ్ ను ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమావేశంలో రింగురోడ్డు నిర్మాణం, రిజర్వాయర్ వ్యవస్థ వినియోగం వంటి ప్రాజెక్టుల కోసం సీఎం చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అందరి దృష్టిని ఆకర్షించింది.

ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎంఏయూడీ) మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ.. అమరావతికి రూ.15,000 కోట్లు విడుదల చేసేందుకు ప్రపంచబ్యాంకు అంగీకరించిందని.. కావున వరద నివారణ ప్రణాళికలను వీలైనంత త్వరగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా సెప్టెంబరులో విజయవాడకు వరదలు రావడంతో రాజధాని ప్రాంతంలో ఆందోళనకర పరిస్థితి ఏర్పడిందని.. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతపై సమస్యను పరిష్కరించాలన్నారు.

**పలు ప్రాంతాల్లో రిజర్వాయర్లు**

ఇందులో భాగంగానే అమరావతిలోని పలు ప్రాంతాల్లో 217 కి.మీ మేర రిజర్వాయర్లు నిర్మిస్తున్నామన్నారు. అందులో రాజధాని ప్రాంతంలోని కొండవీటి, పాలవాగు వద్ద గ్రావిటీ కెనాల్ రిజర్వాయర్లు, నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరు, వుండవల్లిలో స్టోరేజీ రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. కాగా ఈ గ్రావిటీ కెనాల్ సిస్టమ్ అనేది నెదర్లాండ్ లో ఉపయోగించబడుతుంది. ఈ సిస్టమ్ ద్వారా నదులు లేదా కాలువల నుండి నీటిని పొలాలు, జలాశయాలకు మళ్లించడానికి గ్రావిటీ ఉపయోగించబడుతుంది.

**గ్రావిటీ కెనాల్ సిస్టమ్?**

గ్రావిటీ కెనాల్ సిస్టమ్ అనేది ప్రాథమికంగా గురుత్వాకర్షణ సూత్రంపై ఆధారపడిన డ్రైనేజీ, నీటిపారుదల వ్యవస్థ. ఈ విధానంలో కాలువల ద్వారా గురుత్వాకర్షణ శక్తితో నీటిని ఒక చోట నుండి మరొక చోటకి రవాణా చేస్తారు. ఇది ప్రధానంగా నీటిపారుదల కోసం ఉపయోగించబడుతుంది. ఈ వ్యవస్థలో నీరును ఎత్తైన ప్రదేశం నుండి దిగువ ప్రదేశానికి మళ్లిస్తారు. వీటిలో కాలువలు, చానెల్స్ ఉపయోగిస్తారు. అయితే ఇందులో చానెళ్లు పొలాలకు మాత్రమే నీటిని అందించడానికి ఉపయోగపడతాయి.

ఇక గ్రావిటీ కెనాల్ సిస్టమ్ ను గంగా కెనాల్, ఇంద్రప్రస్థ కెనాల్ మొదలైన భారతదేశంలోని అనేక నీటిపారుదల ప్రాజెక్టులలో ఉపయోగించబడుతుంది. ముఖ్యంగా ఈ కాల్వలు రైతులకు సాగునీరు అందించేందుకు ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి.

**వరదలను ఎలా నివారిస్తాయి?**

అయితే గ్రావిటీ కెనాల్ సిస్టమ్ అనేది కొంత వరకు సహాయపడుతుంది. ప్రధానంగా ఈ గ్రావిటీ కెనాల్ సిస్టమ్ అనేది నీటిపారుదల కోసం రూపొందించబడింది. దీని ద్వారా నదులు లేదా జలాశయాల నుండి నీటిని నియంత్రిత ప్రదేశాలకు మళ్లిస్తారు. ముఖ్యంగా వరదల సమయంలో నీటి స్థాయిలు పెరిగినపుడు ఆ వరద నీటిని లోతట్టు ప్రాంతాల నుండి బయటకు పంపడానికి వీలు కల్పిస్తుంది. దీని వల్ల లోతట్టు ప్రాంతాలు సేఫ్ గా ఉంటాయి. దీని ద్వారా వరద ప్రభావాన్ని నివారించవచ్చు.

## నేటి నుంచి కులగణన...

**మంచిర్యాల, నవంబరు 5** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సర్వే ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభం కానుండగా, 60 రోజుల్లో పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకోసం 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్‌ను నియమించారు. ఇండ్లకు నంబర్లు వేసే పని ఇప్పటికే పూర్తికాగా, ఇక కుటుంబ సర్వే ప్రారంభం కానుంది. ఈ సర్వే ద్వారా రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ ముఖచిత్రం తేటతెల్లం కానుందని అభిప్రాయపడుతున్నారు. 2014 ఆగస్టు 19న ఒక రోజులో గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. దీంతో వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న వారంతా ఆ రోజు తమ తమ స్వస్థలాలకు చేరుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో సభ్యులందరూ ఉండాల్సిన అవసరం లేదు. కుటుంబానికి సంబంధించిన ఎవరో ఒకరు వివరాలు చెబితే ఎన్యూమరేటర్లు నమోదు చేసుకుంటారు.

**అన్ని వివరాలు చెప్పాల్సిందే...**

సర్వేలో కులంతో పాటు ఆదాయం, ఆస్తులు వంటి వ్యక్తిగత వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. మొత్తం 75 ప్రశ్నలతో రూపొందించిన ఫార్మాట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని నమోదు చేయనున్నారు. తెలంగాణలో ఆయా కులాల జనాభా ఎంత? ఒక కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉన్నారు? వారు ఏం చదువుకున్నారు? ఏం ఉద్యోగం చేస్తున్నారు? ఎంత సంపాదిస్తున్నారు? వారికి ఉన్న ఆస్తిపాస్తులు ఏమిటి? వాటిని ఎలా సంపాదించారు? ఇప్పటివరకు ఏఏ పథకాల ద్వారా లబ్ధిపొందారు? వంటి ప్రశ్నలకు కచ్చితమైన సమాధానం చెప్పాల్సి ఉంటుంది.



# అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిధం



-సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పిలుపు

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 05 . పల్లె వెలుగు న్యూస్ ):భూమికోసం భుక్తి కోసం దేశ వ్యక్తి కోసం పోరాడి అమరులైన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అగ్ర నాయకుల సంస్మరణ సభను మంగళవారం నిర్వహించారు. నంద్యాల ఆల్ మదర్ ఫౌండేషన్ కార్యాలయం నందు ఎస్డ చౌడప్పధ్యక్షతన అమరవీరుల సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీకర్నూలు జిల్లా ఉమ్మడి కార్యదర్శి వై నరసింహులు మరియు సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల కార్యదర్శి ఎం శంకర్ అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి ఆనంద్ మాట్లాడుతూ దేశంలో తాడిత పీడిత అణగారిన వర్గాల హక్కుల కొరకు దున్నేవాడిదే భూమి అని నినాదంతో పోరాటాల నిర్వహించి భారత విప్లవద్యమంలో అగ్ర నాయకులైన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నీలం రామచంద్రయ్య తరిమెల నాగిరెడ్డి పోట్ల రామ నరసయ్య కొల్లా వెంకయ్య పెద్దింటి గోకారి తదితరులు నవంబర్ మాసంలో రాజ్యం చేత కొంతమంది మరియు అనారోగ్య కారణాలవల్ల నవంబర్ మొదటి మాసంలోనే పై నాయకులు అమరత్వం పొందడం జరిగింది. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నవంబర్ మొదటి వారాన్ని అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహించాలని సిపిఐల ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నంద్యాల పట్టణంలో నిర్వహించడం జరిగింది. పై అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరే కంగా పోరాటాలు నిర్వహించాలని పై నాయకులు పిలుపునిచ్చారు .దేశంలో దోపిడి పీడన లేని అసమానతలు లేని నూతన ప్రజాస్వామిక విప్లవం కొరకు పరితపించిన భారత విప్లవద్యమ అగ్ర నాయకుల పోరాట స్ఫూర్తిని వారి ఆదర్శాన్ని మనం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా ప్రజల లౌకిక ప్రజాస్వామిక విలువలకు తిలోదకాల లిచ్చి మతతత్వాన్ని మత



విద్వేషాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య విభజన రాజకీయాలు చేస్తున్నారని పై నాయకులు విమర్శించారు.రాష్ట్ర ములో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో విఫలమైందని తక్షణమే పెంచిన విద్యుత్ ఛార్జీలు పెరిగిన నిత్యవసర మరియు కూరగాయల ధరలను తగ్గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అమరుల స్ఫూర్తితో ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలని పై నాయకులు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టి యు నాయకులు డ ఫారుక్ రఫీభవన నిర్మాణ కార్మిక సంఘం డివిజన్ నాయకులు పటాన్ అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు అల్లా బకాష్ రోషి రెడ్డి పెద్దిరెడ్డి రమణమ్మ శివ అశోక్ తదితరులు పాల్గొన్నారు సభ ప్రారంభానికి ముందు రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు జోహార్లు అర్పించారు.

# జాతీయ విద్యా దినోత్సవ వ్యాసరచన పోటీలు

-భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా

-నిర్వహణ నందాల ఐఎంఏ, లయన్స్ క్లబ్

-9వ తేదీ, పాఠశాల విద్యార్థులకు

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 05 పల్లె వెలుగు న్యూస్ ):స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి,భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా నవంబర్ 11 జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకుని, ఐఎంఏ నంద్యాల,లయన్స్ క్లబ్ నంద్యాల సంయుక్త నిర్వహణలో ఈనెల తొమ్మిదవ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల భాషలలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుంది. "మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం-సందేశం" అన్న అంశంపై 90 నిమిషాలు కేటాయించి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. వ్యాసరచన రాయడానికి అవసరమైన కాగితాలు నిర్వాహకులు అందజేస్తారు.పాల్గొనదలచిన వారు ఏడవ తేదీ సాయంత్రం 6 గంటలలోపు లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ 9866367560 నెంబర్ కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలి.పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రం అందజేయబడుతుంది. తెలుగు, ఆంగ్ల భాషలలో వేరువేరుగా ప్రథమ, ద్వితీయ,తృతీయ మరియు రెండు స్పెషల్ జ్యూరీ విజేతలకు 11వ తేదీ రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించే కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ సహకారంతో బహుమతులుగా దేశ నాయకుల పుస్తకాలు, జ్ఞాపికలు,బహుమతి ప్రశంసా పత్రాలు అందజేయబడతాయి. ఈ వ్యాసరచన పోటీలలో పాల్గొనవలసిందిగా కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ రవికృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, కోశాధికారి సురేంద్ర నాథ్ రెడ్డి,లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ళ నాగరాజు పాఠశాల విద్యార్థులను ఆహ్వానిస్తున్నారు.



# రజకులకు నానినేటెడ్ పదవులను కేటాయించాలి

-ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి.

-రజక ఎస్సీ సాధన చైతన్య సమితి వ్యవస్థాపకులు నందవరం శ్రీనివాసులు రజక

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 05 . పల్లె వెలుగు న్యూస్ ):రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని నమ్ముకొని గెలుపు కోసం కృషి చేసిన రజక సామాజిక వర్గానికి చెందిన నాయకులకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పదవులను కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదేల పవన్ కళ్యాణ్, ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు లను ఏపి రజక ఎస్సీ సాధన చైతన్య సమితి వ్యవస్థాపకులు నందవరం శ్రీనివాసులు రజక మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో రజక సామాజిక వర్గం ఎన్నికలు ఎప్పుడు వచ్చినా,వారి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ టీడీపీ పార్టీకి అండగానిలుస్తూ, పార్టీ విజయం కోసం అహర్నిషలు కృషి చేశారని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మా బీసీలు,మా ఎస్సీలు అంటూనే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ పదవులను కేటాయించ కుండా , కనీసం నామినేటెడ్ పదవులను కేటాయించాకుండా మోసం చేశారని విమర్శించారు. అదేవిధంగా జీఓ నెంబర్ 343 ప్రకారంగా దోభీఘాట్ల నిర్మాణం కోసం నిధులను కేటాయించాలని,ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ధోభి కాంట్రాక్టులు రజకులకే ఇవ్వాలని, జీఓ నెంబర్ 27 ప్రకారం దేవాదాయ శాఖ,ప్రభుత్వ సంస్థలలో రజకులకు పదవులు ఇవ్వాలని కోరారు. కేంద్ర పాలిత 18 రాష్ట్రాలలో రజకులు ఎస్సీ, ఎస్టీ లుగా ఉన్నారని, కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే బీసీలుగా కొనసాగుతుండడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు, కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తామని, అంతవరకు రజకులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 2004 సంలో చంద్రబాబు నాయుడు సీఎం గా ఉన్న సమయంలో జీ ఓ నెంబర్ 06 ప్రకారం రజక వెల్ఫేర్ అండ్ మానిటరింగ్ కమిటీలను వెంటనే అమలు చేయాలని కోరారు.అలాగే తెలుగుదేశం పార్టీ విజయం కోసం కృషి చేసిన సీనియర్ నాయకులకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పదవులను కేటాయించాలని ఆయన కోరారు.



## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం : స్ఫూర్తి మధు

డోన్ : పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :05

కష్టాల్లో ఉన్న వారిని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ కనీస ధర్మమని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు స్ఫూర్తి మధు అన్నారు. డోన్ పట్టణంలో ఇందిరా నగర్లో నివసించే చాకలి తాయన్న అనారోగ్యంతో ఇంటికి పరిమితమై కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉండటంతో స్ఫూర్తి సభ్యులు దాతల సహకారంతో తాయన్న కుటుంబానికి బియ్యం పాకెట్, ఒక నెలకు సరిపడా నిత్యావసరాలు, వెయ్యి రూపాయల ఆర్థిక సాయం అందించారు. అలాగే పట్టణానికి చెందిన కీ:శే బీ.కె నాయుడు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో పద్మావతి వృద్ధాశ్రమం మరియు రైల్వే స్టేషన్ ప్రాంతంలో భోజనాలు అందించి ఎంతోమంది వృద్ధుల, అభాగ్యుల ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా దాతలకు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, చంద్ర, భాస్కర్, నారాయణ స్వామి, శివయ్య, హోటల్ శివ, రాజా హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ఒప్పందాల జీవో ను వెంటనే విడుదల చేయాలి - సీఐటీయు.

### డాక్టర్ అలీమ్ కు వినతిపత్రం అందజేసిన ఆశావర్కర్లు.

బేతంచెర్ల నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్

రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీవోలను,సర్కులర్లను వెంటనే విడుదల చేయాలని బేతంచెర్ల సిఐటియుమరియు ఆశా వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మంగళవారం ప్రభుత్వాన్ని కోరారు

ఆశా వర్కర్స్ సమస్యలపై కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు యూనియన్ నాయకులతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందల జీవోలను వెంటనే విడుదల చేయాలని, బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామం లోని పీ.హెచ్.సి లో డాక్టర్ అలీమ్ కు ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు) మండల నాయకురాలు సుజాత ఆధ్వర్యం లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మధు శేఖర్ మాట్లాడుతూ 9 నెలలు కావస్తున్న జీవోలు విడుదల కాకపోవడంతో ఆశ వర్కర్స్ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో అనేకమంది ఆశా వర్కర్స్ రిటైర్మెంట్ చేశారని, 60 నుండి 62 సంవత్సరాల వయసు పెంపుదల జీవో రాకపోవడంతో ఆశా వర్కర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆశా వర్కర్స్ కు,బీమా సౌకర్యం కల్పించాలని, ఫీల్డ్ వర్క్ సెంటర్ వర్క్ పని చేయని సెల్ ఫోన్స్ తో మెజార్టీ ఆశాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్స్ కు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు, ఆశాలు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

రేషన్ కార్డుదారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వచ్చే ఏడాది జనవరి నుంచి తెలంగాణవ్యాప్తంగా రేషన్ కార్డు ఉన్న వారందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇది దేశ చరిత్రలో ఓ మైలురాయి అన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

దాన్యం సేకరణ కేంద్రాల్లో ఎలాంటి గందరగోళం ఉత్పన్నం కాకుండా... రైతులకు మద్దతివ్వడానికి ప్రజాప్రతినిధులు క్షేత్ర పర్యటనలు నిర్వహించాలన్నారు. సన్న ధాన్యంపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడం చారిత్రాత్మకమన్నారు. ధాన్యం సేకరణను విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులను కోరారు. ఈరోజు సాయంత్రం ఆయన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



## రంగాపురం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం




బేతంచెర్ల నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్ బేతంచెర్ల మండలం ఆర్ఎస్.రంగాపురం గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ మాట్లాడుతూ కంది పంట లో ఇప్పుడు గూడు పురుగు అధికంగా ఉందని, దాని నివారణకు ఏమమేక్టిన్ బెంజోస్తే గానీ, నోవోలురోన్ గానీ, టాకుమి అనే పురుగు మందును పిచికారి చేసుకోవాలని సూచించారు మరియు కంది లో పిండి నల్లి అనే పురుగు కూడా వస్తుందని దాని నివారణకు ప్రొఫైనోఫోస్ లేదా తీయోమెతోక్సిమ్ అనే పురుగు మందును పిచికారి చేయాలని సూచించారు. మరియు సెరికల్చర్ డిపార్ట్మెంట్ ఎఎస్ఓప్రసాద్ సెరికల్చర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో అగ్రికల్చర్ అసిస్టెంట్ యశోద, భారతి మరియు ఎఈఓలు మధు,మహమ్మద్, బెన్నీరాజు రైతులు పాల్గొన్నారు.

## పంటల బీమా ప్రీమియం రైతులు చెల్లించాలి




కొత్తపల్లి : నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్ మండలంలోని గువ్వలగుంట్ల గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమన్ని మండల వ్యవసాయ అధికారి నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీ సీజన్ నందు వేసిన పంటలకి బీమా పరిహారం పొందాలంటే బీమా ప్రీమియం చెల్లించాలని, ప్రకృతి విపత్తులు, అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితుల్లో పంటల నష్టపోయినప్పుడు భీమ పరిహారం అందాలంటే బీమా ప్రీమియం రైతు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.వ్యవసాయ రుణాలు తీసుకొని రైతులు మరియు కౌలు రైతులు గ్రామ సచివాలయాలు, ఉమ్మడి సేవా కేంద్ర ద్వారా పంటల బీమాను చెల్లించవచ్చని తెలిపారు. ఇప్పటికే బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్న రైతుల నుంచి భీమా ప్రీమియం బ్యాంకు మినహాయించుకుంటున్నాయన్నారు.డిసెంబర్ 15వ తేదీ లోపల పంటల బీమా ప్రీమియం చెల్లించాలని వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు.అనంతరం రైతులతో ప్రస్తుత పంటస్థితిగతులను గురించి చర్చించారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు జాహిద్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు



## సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు.




బేతంచెర్ల నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ ఆదేశాలతో బేతంచెర్ల పట్టణంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు సమాచార హక్కుచట్టం (2025) పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో సమాచార హక్కు చట్టం లో ఉన్నటువంటి చట్టాల గురించి, మండల వ్యవసాయఅధికారి జి. కిరణ్ కుమార్ వివరించడం జరిగింది ఎవరైనా పౌరులు సమాచారం అడిగితే, 30 రోజుల లోపు, అడిగిన వారికి సమాచారం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారికి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, పౌరులు,అగ్రికల్చర్ అసిస్టెంట్ లు,ఎఈఓలు మధు, మహమ్మద్, బెన్నిరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న వ్యక్తికి రక్తదానం.

బేతంచెర్ల నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్ కర్నూలు ప్రైవేట్ హాస్పిటల్లో డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న అయ్యన్న ( 29సం.) అనే వ్యక్తికి,రక్త కణాలు అవసరం అవ్వగా, జి.బాలకృష్ణ (ఓం విఈ) ను అడిగిన వెంటనే ముందుకు వచ్చి, ఎస్ డిపి (సింగల్ డోనర్ ప్లేటిలెట్స్) డొనేట్ చేయడం జరిగింది.ఎస్ డిపి (సింగల్ డోనర్ ప్లేటిలెట్స్ ఒక్క వ్యక్తి నుంచి తీయడానికి సుమారుగా ఒక గంట పైనే పడుతుంది.) మీ అమూల్యమైన సమయాన్ని కేటాయించి అడిగిన వెంటనే నేను సైతం అంటూ ముందుకు వచ్చి రక్తదానం చేసిన మీకు లైఫ్ యువనేత్ర సేవా సమితి బేతంచెర్ల వారి తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.



# సేంద్రియ వ్యవసాయ పద్ధతులు ద్వారా అధిక దిగబడులు



**మహానంది నవంబర్ 05పల్లె వెలుగు న్యూస్** సేంద్రియ వ్యవసాయ పద్ధతులు ద్వారా అధిక దిగబడులు సాధించవచ్చు అని ఏఈఓ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.వరి విత్తన శతం,జీవన ఎరువులైన సూడోమోనాస్,ట్రైకోడెర్మా విరిడే వాటినీ వాడాలని రైతులకు వివరించారు.హార్టికల్చర్ అధికారిణి రాజేశ్వరి,గ్రామ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# నాలుగో వార్డ్ లో పారిశుధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్.




**నందికొట్కూరు నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్** మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు నందు మంగళవారం మున్సిపల్ కార్మికులు పారిశుధ్య పనులను కమిషనర్ ఎస్ బేబీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పట్టణ మరియు వార్డు ప్రజలకు చెత్తాచెదారం ను ఇష్టంసారంగా రోడ్లపై వేయకుండా చెత్తకుండీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డ్రైనేజీ కాలువలలో ప్లాస్టిక్ వ్యక్తపదార్థాలను వేయరాదని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ పట్టణ ప్రజలను కోరారు. కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ శేఖర్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక



**నందికొట్కూరు నవంబర్ 5( నంది పత్రిక )** రాష్ట్రస్థాయి యోగా పోటీలకు నందికొట్కూరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి తెలిపారు. సోమవారం యోగ పోటీలలో ప్రతిభ కనబరిచిన పాఠశాల సిబ్బంది, విద్యా కమిటీ చైర్మన్, అభినందించారు. రాష్ట్రస్థాయి ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17 బాలుర, బాలికల యోగా పోటీలలో నందికొట్కూరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన క్రీడాకారులు తమ ప్రతిభ నైపుణ్యం ప్రదర్శించి రీథమిక యోగలో రెండవ స్థానం గెలుపొందడం చాలా గర్వకారణం అన్నారు. సందర్భంగా యోగ ఇన్ సెక్టర్ విశ్వతేజ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రతిష్ట తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో పిడి లు పద్మలత, దోర్తి,భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బేతంచెర్ల అయ్యప్ప దేవాలయంలో చోరికి గురైన విగ్రహాలు లభ్యం



**బేతంచెర్ల నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల పట్టణ శివారులో ఉన్న అయ్యప్ప దేవాలయం నందు 2024 జూలై నెల 7 వ తేదీన శ్రీ విగ్నేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి విగ్రహాలను గుర్తు తెలియని దుండగులు దొంగిలించడం జరిగింది. బేతంచెర్ల పోలీసులు దేవాలయంను క్షుణ్ణంగా పరిశీలించి సంఘటన పోలీస్ స్టేషన్ లో కేసు రికార్డ్ చేశారు. ఈ చోరికేసును పోలీసులు చేదించారు. గతనెల 28 న అవుకులో దొంగలు పట్టుబడ్డారు.దొంగల దగ్గర ఉన్న విగ్రహాలు బేతంచెర్ల అయ్యప్ప గుడిలో ఉన్నవని నిర్ధారించి, బేతంచెర్ల సీఐ వెంకటేశ్వర రావు, ఎస్ఐ. రమేష్ లు అయ్యప్ప స్వామి ఆలయ నిర్వాహకులకు మంగళవారం విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ముఖ్యులు బచ్చు సుబ్రహ్మణ్యం, పోలూరు రాఘవరెడ్డి, కమిటి సభ్యులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లు పారిశ్రామిక వాడ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది








## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ బ్యూరో ........**ఓర్వకల్లు పారిశ్రామిక వాడ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..

మంగళవారం ఓర్వకల్లు తహసిల్దార్ కార్యాలయంలో ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధిపై ఏపీఐఐసీ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..అనంతరం మెగా ఇండస్ట్రియల్ హబ్ కు సంబంధించి ఏపీఐఐసీ భూముల్లో జరుగుతున్న మౌలిక వసతుల పనులను కలెక్టర్ పరిశీలించారు..

ఈ సందర్భంగా కలెక్టర్ ముచ్చుమర్రి నుంచి ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీటిని సరఫరా చేసేందుకు ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.. పనులు 50 శాతం పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఐఐసీ అధికారులను ఆదేశించారు.. పారిశ్రామిక వాడ భూముల్లో జరుగుతున్న ఇంటర్నల్ రోడ్ల పనులను పరిశీలించి, వచ్చే మూడు నెలల లోపు పనులు పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..జిల్లా అభివృద్ధికి ఓర్వకల్లు పారిశ్రామిక వాడ గ్రోత్ ఇంజన్ గా ఉపకరిస్తుందని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు..

**తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

ఓర్వకల్లు తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు..కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు... ప్రజలకు ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను గడువు లోపు నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.. కొత్తగా ఓటరు నమోదు కొరకు ఇప్పటివరకు ఏమైనా దరఖాస్తులు వచ్చాయా? అని కలెక్టర్ ఆరా తీశారు..వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, పరిశ్రమల శాఖ ఇన్చార్జ్ జిఎం అరుణ, ఓర్వకల్లు తహసీల్దార్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు..



# మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపడుతున్నాం.





## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్** నగరంలో ఉత్పన్నమయ్యే మురుగునీరు డ్రెయినేజీ కాలువల ద్వారా సాఫీగా వెళ్లేలా అన్ని చర్యలు చేపడుతున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. మంగళవారం ఉదయం 14 వ డివిజన్ లోని ఎమ్మార్ పల్లి, మజ్జిగ కాలువ, బైరాగిపట్టేడ, కేశావయన గుంట ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణతో కలసి డ్రెయినేజీ కాలువలను పరిశీలించారు. అలాగే 15 వ ఫైనాన్స్ నిధులతో న్యూ బాలాజీ కలని, చింతలచెను, అన్నమయ్య మార్గ్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన మురుగు కాలువల్లో ఇప్పటికే మురుగు మట్టి, చెత్త తొలగించడం జరిగిందని అన్నారు. దీంతో మురుగు నీరు, వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా సజావుగా వెళ్ళాయని అన్నారు. అదే విధంగా మిగిలిన కాలువల్లో చెత్త తొలగింపు పనులు చేపట్టాలని అన్నారు. అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. 15 వ ఆర్థిక నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మహేష్, ఏసిపి బాలాజీ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.. ....**

ఆంధ్రప్రదేశ్రాష్ట్రముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఈ రోజు సెక్రెటరియేట్ లొని వారి చాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం జిల్లాలోని సమస్యలను గత ప్రభుత్వం చేసినటువంటి అవినీతి ఆరోపణలు సీఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని మా వంతు మేము కృషి చేస్తున్నామని ఆయన కార్యకర్తలకు అనుకూలంగా ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు.

# మార్కెట్ యార్డులో అక్రమాలకు చెక్ పెడుతాం





## - ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

**ఆదోని ప్రతినిధి ,నవంబర్5 పల్లె వెలుగు న్యూస్** ఆదోనిలోని జాతీయ వ్యవసాయ మార్కెట్ యార్డులో అక్రమాలకు ఇకనుండి చెక్ పెడతామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలిపారు.

మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ తో కలిసి మార్కెట్ యార్డ్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.

అందులో భాగంగా మార్కెట్ యార్డులో గల రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు,

అదేవిధంగా అక్కడ పని చేస్తున్నటువంటి కూలీలను, హమాలీలను , గుమస్తాలను కలిసి వారి యొక్క సమస్యలు అక్కడ జరుగుతున్నటువంటి విషయాల పైన క్షుణ్ణంగా మాట్లాడారు.

మార్కెట్ యార్డ్ లో మాలిక సదుపాయాల పైన మార్కెట్ యాడ్ సెక్రెటరీ తో ఆరా తీశారు.

అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి అన్ని సమస్యలు నేను తెలుసుకున్నానని, ప్రజలకు, రైతులకు, కూలీలకు, హామాలీలకు ఉన్నటువంటి ఇబ్బందులను నేను తెలుసుకున్నానని, ఆయా సమస్యల పరిష్కారం కోసం సీఎం దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

ఇంతకుముందు జరిగినటువంటి అక్రమాలకు చెక్ పెట్టి ఎక్కడా కూడా అక్రమాలు జరగకుండా చూసే బాధ్యత నేను తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఎంఆర్ఓ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహానంది క్షేత్రంలో శ్రీ కృష్ణ దుర్గ స్వధర్మ సాధనా నిలయం పీఠాధిపతి పూజలు



**మహానంది నవంబర్ 05 పల్లె వెలుగు న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని ఏలూరు జిల్లా అగిరిపల్లి శ్రీ కృష్ణ దుర్గ స్వధర్మ సాధనా నిలయం పీఠాధిపతి శ్రీ వీర కృష్ణ భగవాన్ శర్మ వారి శిష్య బృందంతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా వీరికి దేవస్థానం అధికారులు,ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.వారు మహానందీశ్వర స్వామివారికి అభిషేకం,శ్రీ కామేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు.

# గ్యాస్ సిలిండర్లు పేలి పూరి గుడిసెలు దగ్ధం

## -ఐదు లక్షల నష్టం..

## సర్వం నష్టపోవడంతో బాధితుల బాధ వర్ణనాతీతం



**మహానంది నవంబర్ 05 పల్లె వెలుగు న్యూస్** గ్యాస్ సిలిండర్లు పేలి గుడిసెలు దగ్ధమైన ఈ ఘటన మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.కొత్తకోట్టాలకు చెందిన తండ్రి నక్క సుబ్బుడు,తన కుమారుడు లింగమయ్య మేకలు మేపుతూ జీవనం సాగిస్తున్నారు.ఇంట్లో ఎవరు లేని సమయంలో మంటలు చెలరేగి,రెండు గ్యాస్ సిలిండర్లు పేలి,గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి.దీంతో ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో,ఒక్కసారిగా స్థానికులు ఉలిక్కిపడ్డారు.వెంటనే గమనించిన స్థానికులు మంటలార్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.సమాచారం అందుకున్న నంద్యాల అగ్నిమాపక అధికారులు, సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపుచేశారు.అప్పటికే పూరి గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి.ఈ ప్రమాదంలో గుడిసెల్లో ఉన్న సుమారు రూ.లక్ష రూపాయల నగదు,2 తులాల బంగారం,3 మేక పిల్లలు,సామగ్రి, బట్టలు పూర్తిగా కాలిబూడిదయ్యాయి.ఈ ప్రమాదంలో సుమారు 5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు.తమని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు.





# ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వ పాలన సాగుతోంది.





## రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవితలి

## ముఖ్యమంత్రి ఆలోచనా విధానాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి పాటుపడతాం

**కడప, చీఫ్ బ్యూరో నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రజల కోసం పని చేస్తోందని.. ఆ దిశగా జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులుసమన్వయంతో కృషి చేయాలని.. రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ ఆధ్వర్యంలో.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు ఎం.వి. రామచంద్రా రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డా.దాసరి సుధా, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ... గత చరిత్ర చూస్తే 2014-19 లో రాష్ట్రంలో ఎక్కువ శాతం రోడ్లు వేసిన ఘనత తెదేపా ప్రభుత్వానికిదక్కుతుందని, గత ప్రభుత్వ పాలనలో రోడ్లను పట్టించుకోలేదని చెప్పారు. జిల్లాలో ఏదైనా కల్వర్టులు, బిడ్జిల మరమ్మత్తులు ఉంటేవెంటనే వాటికి ప్రతిపాదనలుపంపించాలని అధికారులకుసూచించారు.సంక్రాంతిలోగా నాణ్యతగా పనులన్నీ పూర్తి చేయాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా వివిధ పథకాల కింద జరుగుతున్న పనుల వివరాలను అధికారులు అడిగి తెలుసుకొని తగు సూచనలు జారీ చేశారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా.. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ప్రజలకు ఒక జవాబుదారీతనంతో సుపరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలనికోరారుప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తోందని.. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు పారదర్శక పాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని అందుకుని స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారం దిశగా వైఎస్ఆర్ కడప జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు.రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా, విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై... అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇరువురూ సమన్వయంతో పనిచేసి పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నారు. అధికారులు విధులు సక్రమంగా నిర్వహించి జిల్లా అభివృద్ధికి పాటుపడాలన్నారు. పథకాల అమలు విషయంలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ.. శాఖల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతిని ఇంచార్జి కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా ఇంఛార్జి మంత్రికి వివరించారు.ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో గృహ నిర్మాణ పథకంలో జరిగిన గృహ నిర్మాణాలలో భారీ అవినీతి చోటు చేసుకుందని.. దీనిపై ప్రభుత్వం చేపట్టిన విజిలెన్స్ ఎంక్వైయిరీ పూర్తయినా కూడా.. నిజాలు వెల్లడి కాకపోవడంతో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలోని టిడ్కో ఇళ్లను కూల్చేసి.. జగనన్న కాలనీని నిర్మించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కోరారు.

కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల హాస్టల్ నిర్వహణ సరిగాలేదని, సరైన మౌలిక వసతులు లేవని.. తక్షణమే ప్రయివేటు రెంటేడ్ భవనంలోకి మార్పు చేయడం కానీ, లేదా అన్ని సదుపాయాలు ఉన్న ప్రభుత్వ భవనాన్ని కానీ కేటాయించాలని.. మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే.. బీసీ వేల్ఫేర్ హాస్టళ్లలో గడువు ముగిసిన చిక్కీలను సరఫరా చేయడం జరుగుతుందనిమంత్రికి తెలియజేసారు. అందుకు స్పందించిన మంత్రి.. తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ కు తెలిపారు.

కడప కార్పోరేషన్ పరిధిలో దాదాపు 15 వేల కుటుంబాలకు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని.. జల్ జీవన్ మిషన్ పథకాన్ని కడప నగర కార్పోరేషన్ లో నిధుల దుర్వినియోగం జరుగుతోందని.. పరిశీలించాలని కోరారు.

అలాగే కడప నగరంలో వాగులు వంకలు పోరంబోకు భూముల కబ్జాలు విపరీతంగా పెరిగిపోవడంతో.. డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడంతో పాటు.. వర్ష కాలంలో లోతట్టు ప్రాంతాలు, పేదల ఇల్లు జలమయం అవుతున్నాయని తెలిపారుఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. కడప రిమ్స్ లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అలాగే.. పిహెచ్ సి లలో వైద్య సేవలు విస్తృతం చేయాలని కోరారు. అలాగే.. ఇటీవల రిమ్స్ లో ఒక ఇనాగరేషన్ ప్రోగ్రాంకు వైద్యనారోగ్య శాఖామంత్రి హాజరైన సందర్భంలో రిమ్స్ నిర్వాహకులు ప్రోటోకాల్ పాటించలేదని.. మంత్రికి ఫిర్యాదు చేశారు. అందుకు స్పందించిన ఇంచార్జి మంత్రి వెంటనే యాక్షన్.తీసుకోవాలని.. ఇంచార్జి కలెక్టర్ కు సూచించారు.జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. కొండాపురం 108 అంబులెన్స్ సేవలు నిలిచిపోయాయని.. సేవలనుపునరుద్ధరించాలని తెలియజేసారు. జిల్లాలో వ్యవసాయ సాంకేతికతపై గ్రామీణ రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ఆ దిశగా వ్యవసాయ అనుబంధ రంగాలను పటిష్టం చేసే దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. సభాముఖంగా తెలియజేసారు.

ఎమ్మెల్సీ.రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పులివెందుల మున్సిపాలిటీలో వర్ష కాలంలో కుడా నీటి ఎద్దడి నెలకొందని, డిఎంఎఫ్ నిధుల నుండి అవసరమైన నిధులను విడుదల చేయాలని మంత్రి.దృష్టికి తీసుకొచ్చారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పటిష్టం చేయాలని.. సబ్ కెనాల్స్ నిర్మాణం చేపట్టడంతో పాటు.. నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను అధికారులు సక్రమంచ చూడాల్సిన అవసరం ఉందని.. మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇంఛార్జి మంత్రి సవిత మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షేమ పథకాలను సంతృప్త స్థాయిలో ప్రజలకు అందిస్తూనే.. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుతూ.. నష్టాలను పూడ్చుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని అందుకుని జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా, విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన అధికారులు అర్హులైన వారందరికీ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే దిశగా కృషి చేయాలన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాపై నమ్మకంతో నన్ను ఇంచార్జి జిల్లా మంత్రిగా నియమించారని, ఈ అవకాశాన్ని జిల్లా అభివృద్ధి కోసం సద్వినియోగించడం నా అదృష్టంగా భవిస్తున్నానన్నారు. జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, అలాగే జిల్లాలోని ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనేక అంశాలపై అధికారులతో సమీక్షించడం జరిగింది. సమస్యాత్మకంగా ఉన్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

ఈ సమావేశంలో ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆళ్లగడ్డ ఉప ఖజానా కార్యాలయాన్ని తనిఖీ చేసిన గణాంకాధికారి ఎం లక్ష్మీ దేవి దేవి



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని ఉప ఖజానా కార్యాలయాన్ని మంగళవారం జిల్లా ఖజానా శాఖ అధికారి మరియు గణాంక అధికారి ఏం. లక్ష్మీదేవి తనిఖీ నిర్వహించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆమె ఆళ్లగడ్డ ఖజానా కార్యాలయానికి చేరుకొని పలు రికార్డులను పరిశీలించారు. ఖజానా ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్లు, గణాంక విభాగంకు సంబంధించిన రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ శాఖల దస్త్రాలను ఉంచే ఖజానాను కూడా పరిశీలించారు.

అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పెన్షన్ దారులకు పలు కీలక సూచనలు చేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని విశ్రాంత ఉద్యోగులు నామినేషన్ సౌకర్యాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని పెన్షన్ దారుడు జీవించి ఉన్నప్పుడే తమ ఫైల్స్ లో నామినేషన్ సౌకర్యం ఏర్పాటు చేసుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని జిల్లా ట్రెజరీ అధికారి లక్ష్మీదేవి సూచించారు. నామినేషన్ ఉంటే ఎలాంటి సమస్యలు రావని కోర్టుకు కూడా వెళ్లే పరిస్థితి ఉండదని సూచించారు. సబ్ ట్రెజరీ అధికారి సుశీల, అకౌంట్ అధికారి, సిబ్బంది ప్రవీణ్ కుమార్, రాముడు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల భద్రత, రక్షణ, ధ్యేయముగా మరియు ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాలపై అవగాహన




### -నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 05 .పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల నంద్యాల జిల్లా లోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిదిలో విజిబుల్ పోలీసింగ్ మరింత కట్టుదిట్టం చేసి జిల్లాలో పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో ముఖ్యమైన కూడళ్ళ నందు లా %డ% ఆర్డర్ మరియు ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు చేస్తూ, మోటార్ వాహనాలు చట్టం ప్రకారం నియమ నిబంధనలను పాటించని వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణ చేస్తున్నారు.ప్రతి రోజు జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ నిర్వహణ జరుగుతుంది.ఈ విజిబుల్ పోలీసింగ్ లో ట్రిపుల్ రైడింగ్, వాహనానికి సరైన నెంబర్ ప్లేట్లు లేనివారిని, వాహన సంబంధిత రికార్డులు లేనివారిని, హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులను, సెల్ ఫోన్ డ్రైవింగ్,మరియు రాష్ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి జరిమానా విదించడంతో పాటు , వారికి జిల్లా పోలీస్ అధికారులచే రోడ్డు భద్రతా, మోటార్ వాహనాల చట్టం నియమ నిబంధనలు గురించి,యువత చెడుమార్గం వైపు మల్లకుండా అవగాహన చేస్తున్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ల వద్ద స్పీడ్ బ్రేకర్లు సూచించేలా హెచ్చరికల బోర్డులు గమనించాలని ,జాతీయ రహదారులపై స్పీడ్ గన్స్ తో వేగ నియంత్రణకు కృషి చేస్తున్నారు. డ్రంకన్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ లపై ప్రధానంగా దృష్టి ఉంచి నివారణకు కృషి చేస్తున్నామన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేలా, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయకుండా, పరిమితికి మించి ప్రయాణీకులు వాహనాల్లో వెళ్ళకుండా పలు జాగ్రత్తలు పాటిస్తే దాదాపు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని వాహనదారులకు పోలీసు అదికారులు అవగాహన కల్పిస్తున్నారు.పోలీసులు సూచించే నిబంధనలు పాటిస్తూ, ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా సురక్షితంగా గమ్యం చేరాలని, ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని ఈ సంధర్భంగా పోలీసు అదికారులు తెలియజేశారు.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా, మోటార్ వాహనాల చట్టం నియమ నిబంధనలు ప్రకారం నడుచుకోవాలని పోలీసు అదికారులు తెలియజేశారు.



## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్ మెంట్స్ తక్షణమే విడుదల చేయాలి- పిడిఎస్యు.

**నందికొట్కూర్ నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడు మహబూబ్ సహాయ కార్యదర్శి జగదీష్ అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 3423 కోట్లు ఫీజు రిమెంబర్ మెంట్స్ బకాయిలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో విద్యాసంస్థల అధినేతలు సర్టిఫికెట్స్ వారి దగ్గర పెట్టుకుని విద్యార్థిని విద్యార్థుల ను ఇబ్బందులు గురిచేస్తూ ఫీజులు కడితే ఇస్తాం లేదంటే లేదు అనే రీతిలో వ్యవహరిస్తున్నారన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల విద్యార్థులపై ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం తక్షణమే కల్పించుకొని ఫీజులకు సంబంధం లేకుండా వివిధ ప్రైవేట్ కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చేల స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. అదేవిధంగా ఇంటర్ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తామని పాదయాత్ర సందర్భంగా మాటిచ్చిన విద్యాశాఖ మంత్రి లోకేష్ మాట తప్పారని అమ్మ ఒడి స్కాలర్షిప్ల ఫీజు రియంబర్మన్సు ఈ విద్యాసంవత్సరం ఇవ్వడం సాధ్యపడదు అనడం చాలా సిగ్గుచేటు అని వారు మండిపడ్డారు. తక్షణమే ఫీజు రీయింబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ సాంఘిక సంక్షేమ హాస్టల్లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న మిస్ కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో వేలాదిమంది విద్యార్థులను సమీకరించి ఉద్యమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణు సాగర్ విజయ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా టిడిపి అభిమాని దయాకర్ పుట్టినరోజు వేడుకలు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 05 ..పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన టిడిపి అభిమాని దయాకర్ పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు . అనంతరం టిడిపి నాయకుల సమక్షంలో దయాకర్ కేక్ కటింగ్ చేయడం జరిగింది . టిడిపి నాయకులు దయాకర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.









# వైసీపీ నేతలకు తొత్తులుగా నాడు అధికారులు

-బుగ్గన బంధువుకు భూమిని కట్టబెట్టిన వైనం
-అప్పు ఇచ్చిన డబ్బులు అడుగుతుంటే ప్రాణాలు తీస్తామని బెదిరింపులు
-పని కల్పిస్తామని విదేశాలకు తిసుకెళ్లి చిత్రహింసలు
-నేతలకు మొరపెట్టుకున్న బాధితులు
-మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట మంత్రి ఫరూక్
-టిడిపి కేంద్ర కార్యాలయానికి వచ్చి వినతులు సమర్పించిన బాధితులు

**అమరావతి.నవంబర్ 05 . పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల జిల్లాలో వైసీపీ నేతలకు సహకరిస్తూ.. తమ భూమిని అప్పటి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బంధువు బీఆర్సీ బుగ్గారెడ్డికి అక్రమంగా రెవెన్యూ అధికారులు ఆన్ లైన్ చేశారని పాణ్యం మండలం గోరుకల్లు గ్రామానికి చెందిన సురేష్ బాబు తనకు జరిగిన అన్యాయాన్ని ఏకరువు పెట్టారు .మంగళవారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో సురేష్ బాబు టిడిపి నాయకులకు తనకు జరిగిన అన్యాయంపై వివరించారు.లి దీనిపై నాడు ప్రశ్నిస్తే పోలీసులతో బెదిరించారని.. వారికి అక్రమంగా ఆన్ లైన్ చేసిన 14 సెంట్లను రద్దు చేసి ఈ అక్రమాలకు సహకరించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ లో నేతలకు ఫిర్యాదు చేశాడు.అర్జీని స్వీకరించిన రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య, మాజీ శాసనమండలి ఛైర్మన్ ఎంఏ షరీఫ్, బుచ్చిరాంప్రసాద్ లు అర్జీని స్వీకరించి న్యాయం చేస్తామని బాధితుడికి హామి ఇచ్చారు.అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడుగుతుంటే.. తనను, తన కుటుంబ సభ్యులను చంపేస్తామని చింతల చెరువు వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి బెదిరిస్తున్నాడని.. అవసరం అంటే ఇంటి కాగితాలు తాకట్టు పెట్టి రూ.32 లక్షలు అప్పుగా ఇచ్చానని. ఇప్పుడు డబ్బులు ఇవ్వను ఏం చేసుకుంటావో చేసుకోమంటున్నాడని తనకు వెంకటేశ్వరరెడ్డి నుండి రావాల్సిన డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని విజయవాడకు చెందిన యక్కంటి కృష్ణారెడ్డి నేతల ముందు వాపోయాడు.పనిచూపిస్తానని తన భార్యను మస్కట్ తీసుకెళ్లి అక్కడ పనికల్పించకుండా తనకు తిండి పెట్టకుండా ఏజెంట్ ఇబ్బంది పెడుతున్నాడని,తన భార్యను ఇండియాకు తిరిగి పంపించమని అడిగితే డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని,ఏజెంట్ మల్లిడి సుబ్రహ్మణ్యంపై పాలకొల్లు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, తల్లికోసం పిల్లలు బెంగ పెట్టుకున్నారని అంతేకాకుండా మస్కట్ లో ఉన్న తన భార్య ఆరోగ్య పరిస్థితి క్షీణించిందని,తనను ఎలాగైనా ఇండియాకు రప్పించాలని పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన టి. రాజశేఖర్ నేతలకు విన్నవించుకొన్నాడు.తన పొలాన్ని వైసీపీ నేతల కబ్జా చేస్తే.. న్యాయం కోసం పోలీసులు, అధికారులు చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకోవడంలేదని.. తిరిగి తనపైనే దాడులకు దిగుతున్నారని కృష్ణా జిల్లా జి. కొండూరుకు చెందిన మేరెడ్డి సామ్రాజ్యం అనే మహిళ నేతలకు ఫిర్యాదు చేశారు. విచారించి తనకు న్యాయం చేసేలా చూడాలని కోరారు.కేంద్రం నుండి రిటైర్డ్ అయిన మాజీ ఉద్యోగులు తమ ఆరోగ్య సమస్యలపై ఆసుపత్రులకు వెళ్లాలంటే నెల్లూరులో ఉండే %జ+నూ% కు వెళ్లవలసి వస్తోందని.. దూరాభారంతో వృద్ధాప్యంలో ఇబ్బందులు పడాల్సి వస్తోందని.. కావున కర్నూలులో మరో ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఏవైన్ బాబు రాజ్ నేతలను కోరారు. ఆప్రకాశం జిల్లా చిన్నగుడిపాడుకు చెందిన రమణబాబు అనే వ్యక్తి నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. దాదాపు నాలుగు తరాలుగా తమ పూర్వికుల పండిచుకుని అనుభవంలో ఉన్న భూమిని... కరువు రిత్యా ఉపాధి కోసం మరో ఊరికి వెళ్లగా.. అప్పటి నేతల చర్యలతో ప్రభుత్వం ఆ భూమిని వేరోకరికి కేటాయించిందని.. వారికి కేటాయించిన భూమిని రద్దు చేసి తమకు భూమిపై హక్కులు కల్పించాలని.. అలాగే ప్రభుత్వం ఎవరికైతే భూమి కేటాయించిందో వారికి న్యాయం జరిగేలా మరోక చోట భూమి కేటాయించాలని అలా కుదరని పక్షంలో తమకు మరోక చోట అంతే భూమిని కేటాయించాలని విన్నవించుకున్నాడు.

**మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది... మంత్రి ఫరూక్**

గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో కొత్త మసీదుల నిర్మాణం, మరమ్మతులకు నిధులు, షాదిఖానాల నిర్మాణం, చర్చిల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసినప్పటికీ, వైసిపి ప్రభుత్వం నిధులను నిలిపివేసిందని వెంటనే మైనార్టీల సంక్షేమం కోసం నిలిచిపోయిన మైనారిటీ సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని పలువురు ప్రతినిధులు మైనార్టీల తరపున మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ కు విన్నవించారు. ఈ విషయంపై మంత్రి ఫరూక్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఇప్పటికే మైనార్టీల సంక్షేమం కోసం సీఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కార్యాచరణ బద్ధంగా చర్యలు చేపట్టడం జరిగిందని, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఉపాధి కోసం కువైట్ దుబాయ్ గల్ఫ్ దేశాలకు వెళ్లేవారు ఏజెంట్ల చేతిలో మోసపోయి ఆయా దేశాల్లో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఏజెంట్ల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని మంత్రి ఫరూక్ బాధితులకు హామీ ఇచ్చారు

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు సీఎం ఆర్ఎఫ్ సాయం కోసం అర్జీలు తీసుకురాగా.. మరికొందరు నామినేటెడ్ పదవులు ఆశిస్తూ.. నేతలు అర్జీలు ఇచ్చారు. వివిధ సమస్యలపై తమకు న్యాయం చేయాలంటూ పలువురు నేతలను వేడుకున్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు అవగాహన.



**నందికొట్కూరు నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్** గ్రామాలలోని ప్రజలు సైబర్ మోసగాల పట్ల తమ వ్యక్తిగత సమాచారము ను ఇతరుల పట్ల మొబైల్ ఫోన్లో పంచుకోకూడదని, అనవసరంగా వచ్చే లింకులను క్లిక్ చేయరాదని, అలాగే చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో ఎవరు పాల్పంచుకోరాదని, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని ఏదైనా సమస్య ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయాలని రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం ప్రజలను కోరారు. సోమవారం నందికొట్కూరు మండల పరిధిలో బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎస్సై తిరుపాల్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. అనంతరం సిఐ సుబ్రమణ్యం మొబైల్ ఫోన్ నందు జరిగే ఆన్లైన్ మోసాలపై , వాటి వల్ల ఎదురయ్యే ఇబ్బందులను ప్రజలకు వివరించారు. వాటి పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. గ్రామంలో మహిళల పట్ల నుంచి అనుచితంగా ప్రవర్తించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా ప్రశాంతంగా జీవనం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడమే మా కర్తవ్యం: రేవంత్ రెడ్డి

మనది రైజింగ్ తెలంగాణ... కాబట్టి దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడం మన కర్తవ్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని బోయినపల్లి గాంధీ తత్వ చింతన కేంద్రంలో కులగణనపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కులగణన సర్వేను ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు.

కులగణనపై తమ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే ప్రథమ కర్తవ్యమన్నారు. కులగణనను మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. కులగణనను త్వరితగతిన పూర్తి చేసి బీసీలకు అందాల్సిన రిజర్వేషన్లను అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కులగణనను 2025 జనగణనలో పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఈ వేదిక పైనే తీర్మానం చేస్తున్నామన్నారు.

కులగణనపై పౌర సమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్ గాంధీ హైదరాబాద్ రావడం గొప్ప విషయమన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనకు కులగణన సర్వే కీలకమన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు.



## విద్యాశాఖ,రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు



-జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 05 .పల్లె వెలుగు న్యూస్** ):ప్రపంచ సైన్స్ దినోత్సవం, విద్యా దినోత్సవం, బాలల దినోత్సవం సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో, జిల్లా విద్యాశాఖ సహకారంతో ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ఒక ప్రకటన లో తెలిపారు.నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యాసరచన పోటీలకు, ఉపన్యాస పోటీలకు సంబంధించిన పోస్టర్లను డీఈఓ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, కోశాధికారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ సోమవారం రోజు నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియం నందు వ్యాసరచన ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని కావున ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనేల యాజమాన్యాలు సహకరించాలని తెలియజేశారు.దస్తగిరి మాట్లాడుతూ సమాజంలో అవయవ దానం గురించి అవగాహన-విద్యార్థుల పాత్ర అనే అంశంపై 30 నిమిషాల వ్యాసరచన పోటీ ఉంటుందని,పర్యావరణ పరిరక్షణలో కృత్రిమ మేధా పాత్రఅనే అంశంపై మూడు నిమిషాల ఉపన్యాస పోటీ




ఉంటుందని, విద్యార్థులందరూ ఉదయం 9.45 నిమిషాల లోపల వివేకానంద ఆడిటోరియం దగ్గరకు చేరుకోవాలని తెలియజేశారు.వ్యాసరచన పోటీలకు ప్రతి స్కూల్ నుండి కేవలం ఐదు నుండి పదిమంది విద్యార్థులను మాత్రమే పంపవలెనని, ఉపన్యాస పోటీలకు ఇద్దరిని మాత్రమే పంపాలని వ్యాసరచన రాయడానికి పేపరు రెడ్ క్రాస్ పంపిణీ చేస్తుందని ,ప్రతి విద్యార్థి ప్యాడ్, పెన్నులు తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు క్రింది నంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

94900 04866,9618900909.

## మండలానికో ఇంటర్ కళాశాల ఏర్పాటు: మంత్రి నారా లోకేశ్

ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మండలానికో ఇంటర్ కళాశాల ఏర్పాటునకు ప్రణాళికలు రూపొందించాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ నారా లోకేశ్ నేడు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఉండవల్లిలోని నివాసంలో ఇంటర్ విద్యపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ప్రైవేటు కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి ఐఐటీ, మెడిసిన్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఫోటోలను దినపత్రికల్లో ప్రచురించేలా కసరత్తు చేయాలన్నారు.

రిమోట్ ప్రాంతాల్లో జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేసే వారికి త్వరితగతిన అనుమతులు అందించాలని ఆదేశించారు. ఈ ఏడాది ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించడం వల్ల 15 వేల వరకు అడ్మిషన్లు పెరిగాయనే విషయాన్ని అధికారులు మంత్రికి వివరించారు. వచ్చే ఏడాది 2 లక్షల వరకు అడ్మిషన్లు పెరిగేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.

జూనియర్ కాలేజీల్లో పనివేళలు పెంచడంతో పాటు విద్యార్థుల హాజరుపై సమీక్ష, ప్రోగ్రెస్ కార్డులను అందిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఉత్తమ అధ్యాపకులతో విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్సులకు శిక్షణ ఇప్పించాలని ఈ సందర్భంగా నారా లోకేశ్ సూచించారు. వచ్చే ఏడాది నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎన్ సీఈఆర్టీ బుక్స్ ప్రవేశపెట్టడంతో పాటు ప్రశ్నాపత్రంలోనూ మార్పులు చేయనున్నట్లు తెలిపారు.

**పారదర్శకంగా, పకడ్బందీగా మెగా డిఎస్సీకి ఏర్పాట్లు చేయండి**

రాష్ట్రంలో టెట్ -2024 విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో మెగా డీఎస్సీ పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ పై మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ నిర్వహణ విధివిధానాలపై సమావేశంలో చర్చించారు. సాధ్యమైనంత ఎక్కువమంది అభ్యర్థులకు అవకాశం కల్పించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు.

రాష్ట్రంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు ఈనెల 11వ తేదీన నిర్వహించే కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు పూర్తిచేయాలని అన్నారు.

## పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారు

పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ వచ్చింది. నవంబర్ 25న సమావేశాలు ప్రారంభమవుతాయని, డిసెంబర్ 20 వరకు కొనసాగుతాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇవాళ (మంగళవారం) ఎక్స్ వేదికగా ప్రకటించారు. “ కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆమోదం తెలిపారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20, 2024 వరకు శీతాకాల సమావేశాలు జరుగుతాయి” అని ఆయన తెలిపారు.

రాజ్యాంగం ఆమోదం పొందిన 75వ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 26, 2024న సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. కాగా ‘ఒకే దేశం, ఒకే ఎన్నికల’ ప్రతిపాదన, శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ (సవరణ) బిల్లు-2024పై అధికార, విపక్షాల మధ్య వాడివేడిగా చర్చ జరగవచ్చని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

**శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు: అమిత్ షా**

వక్ఫ్ (సవరణ) బిల్లు-2024ను పార్లమెంటు శీతాకాల సమావేశాలలో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. గుర్గావ్‌లోని బాద్‌షాపూర్ ప్రాంతంలో జరిగిన బీజేపీ ఎన్నికల ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ బోర్డు చట్టాన్ని పరిష్కరిస్తామని ఆయన అన్నారు. కాగా వక్ఫ్ బిల్లు సవరణలను బీజేపీ నేత జగదాంబికా పాల్ నేతృత్వంలోని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలించింది. అయితే జగదాంబికా పాల్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని పార్లమెంటరీ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆరోపిస్తున్నారు.







# జనావాసాల్లోకి వన్యప్రాణులు రాకుండా చర్యలు చేపడదాం.

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 5 పల్లె వెలుగు న్యూస్**
జనావాసాల్లోకి వన్యప్రాణులు రాకుండా చర్యలు చేపడతామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. కరకంబాడి మార్గంలోని బయోట్రిమ్, ఫారెస్ట్ నుండి వన్యప్రాణులు ఉపాధ్యాయ నగర్ లోనికి వస్తున్నాయని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో ప్రజలు కమిషనర్ కు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం స్టేట్ సిల్వికల్చరిస్ట్ నరేంద్రన్ తో కలసి కమిషనర్ బయోట్రిమ్, ఉపాధ్యాయనగర్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వన్యప్రాణులు జానావాసాల్లోకి వస్తున్నాయని ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. అవి రాకుండా తగు చర్యలు చేపడదామని అన్నారు. ఉపాధ్యాయ నగర్ వైపు ప్రహరీ గోడ నిర్మించాలని పరిశీలన చేస్తున్నామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఉపాద్యాయ నగర్ రోడ్డు వెంబడి ఉన్న డ్రెయినేజీ కాలువలో చెత్త తీసి బయోట్రిం వైపు వేయడం, వర్షాలు వచ్చినప్పుడు డ్రెయినేజీ పొంగి బయో ట్రిమ్ లోకి వస్తున్నాయని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ను కోరారు. అలాగే బయో ట్రిమ్ నందు నివాసం ఉంటున్న వారి వద్ద ఉత్పన్నమయ్యే చెత్తను తీసుకెళ్ళి చర్యలు చేపట్టాలని కోరారు. డ్రైనేజీ కాలువలో చెత్తను, నివాసాల్లో ఉత్పన్నమయ్యే చెత్తను తరలించేందుకు ఫారెస్ట్ అధికారులతో చర్చించి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయాలని హెల్త్ ఆఫీసర్ ను కమిషనర్ ఆదేశించారు. అలాగే బయో ట్రిమ్ లోకి కుక్కలు వెళ్లకుండా పట్టి స్టరిలైజ్ చేయిస్తామని కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, అసిస్టెంట్ సిల్వికల్చరిస్ట్ పవన్ కుమార్, అసిస్టెంట్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సోమ శేఖర్, తదితరులు ఉన్నారు.




# పోలీస్ అధికారుల బదిలీలల్లో తెదేపా నాయకుల హస్తం

## తద్వారా పోలీసుల్లో నిర్లక్ష్యం అలుముకొన్నది
## అందువల్లే రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయి
## హెూం మంత్రి పై ధ్వజమెత్తిన సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ

**కర్నూలు బ్యూరో . నవంబర్ 05 .పల్లె వెలుగు న్యూస్**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో శాంతి భద్రతలు దెబ్బతినదానికి ముఖ్య కారణం ఎస్సై, సీఐ, డీఎస్పీ అధికారులు వారికి నచ్చిన స్థానాలు కేటాయింపు విషయంలో (బదిలీ అయ్యేందుకు) లక్షల రూపాయలు స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులకు అప్పచెప్ప డమేనని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. రామక్రిష్ణ ఆరోపించారు . మంగళ వారం కర్నూలు లోని సిపిఐ పార్టీ జిల్లా కార్యాయలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామక్రిష్ణ మాట్లాడుతూ లక్షల్లో ముడుపులు చెల్లించుకుని వచ్చిన పోలీస్ అధికారులు శాంతి భద్రతలను కాపాడడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ తతంగం ఉభయ గోదావరి జిల్లాల్లో ఎక్కువ జరిగిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఈ విషయంలో ప్రత్యేక నిఘా చూపాలని కోరారు. మొత్తం మీద రాష్ట్రంలో మహిళలు, ఆడపిల్లలు, చిన్నారుల పై కామాంధుల అత్యాచార ఘటనలు వరుసగా జరుగుచున్నాయని ఆయన పేర్కొన్నారు. నిర్వీర్యం అయిన పోలీస్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. వీటికి హెూంశాఖ మంత్రి వద్ద సమాధానం లేదన్నారు. రాష్ట్రం లో మహిళలు, చిన్నారుల పై జరిగే అన్ని ఘటనలకు హెూం మంత్రి అనిత భాధ్యత వహించాలని రామక్రిష్ణ డిమాండ్ చేశారు.




# జగన్‌కు చంద్రబాబు మరో బిగ్ షాక్..

## టీడీపీలో చేరిన కుప్పం

చంద్రబాబు కంచుకోట అయిన కుప్పంలో విజయం సాధించి సత్తా చాటాలని ప్రయత్నించింది. అయితే.. గత ఎన్నికల్లో సీన్ రివర్స్ అయ్యింది. కుప్పంలో చంద్రబాబు ఎనిమిదో సారి విజయం సాధించారు. చంద్రబాబు చేతిలో పరాజయం పాలైన భరత్ నియోజకవర్గంలో పెద్దగా కనిపించడం లేదు. ఇటీవల ఆయన కనిపించడం లేదంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా నమోదైంది.

అయితే.. ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ కుప్పంతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే పుంగనూరు మున్సిపల్ చైర్మన్ టీడీపీ గూటికి వచ్చేలా వ్యూహాలు రచించింది. అనంతరం ఇప్పుడు కుప్పం మున్సిపల్ చైర్మన్ కూడా టీడీపీ కండువా కప్పుకున్నారు. రానున్న రోజుల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా వలసలు ఉండే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది.

# అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ట్రంప్, జో బైడెన్ ప్రత్యేక పోస్టులు




అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఈరోజు జరుగుతున్నాయి. సుమారు 24.5 కోట్ల మంది అమెరికన్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇప్పటికే ముందస్తు ఓటింగ్ ద్వారా 7.5 కోట్లకు పైగా ఓటర్లు ఓటు వేశారు. ఈ క్రమంలో ఓటర్లను ఉద్దేశిస్తూ రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అధ్యక్షుడు జో బైడెన్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక పోస్టులు పెట్టారు. ఓటర్లందరూ తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**ట్రంప్‌ను కమల ఓడించడం ఖాయం: జో బైడెన్**

"మరికొన్ని గంటల్లో ఎన్నికలు. ఈ ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌ను కమలా హ్యారిస్ ఓడించడం ఖాయం. అందుకు మీరందరూ ఓటింగ్‌లో పాల్గొనాలి. ముందస్తు ఓటింగ్‌ను వినియోగించుకోని వారంతా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోండి" అని బైడెన్ పిలుపునిచ్చారు.

**అమెరికాను మళ్లీ గొప్పగా తీర్చుదిద్దుకుందాం: డొనాల్డ్ ట్రంప్**

"మన దేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన రాజకీయ ఘట్టానికి చేరువలో ఉన్నాం. అమెరికాను మళ్లీ గొప్పగా తీర్చిదిద్దుకుందాం. దీనికోసం మీరందరూ వచ్చి ఓటు వేయండి. కమలా హ్యారిస్ అధికారంలోకి వస్తే పశ్చిమాసియా ఆక్రమణకు గురవుతుంది. ఆమె మూడో ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభిస్తారని ఓటర్లకు తెలుసు. అందుకే ట్రంప్‌నకు ఓటు వేసి, శాంతిని పునరుద్ధరించండి. దేశ రాజకీయ చరిత్రలో అతిపెద్ద, విస్తృతమైన సంకీర్ణాన్ని నిర్మిద్దాం" అని ట్రంప్ అన్నారు.

# కాబోయే విజేతకు విజయ హారతి!

అమెరికా అధ్యక్ష పదవీ ఎన్నిక జీవిత సదృశమైనది. ఆ మహా ప్రజాస్వామిక సమర తీరుతెన్నులు తరచు మారిపోతుంటాయి. అంతిమ విజయం ఎవరిదనే విషయమై మనం ఊహలు చేస్తాం. నిర్దిష్ట అంచనాలకు వచ్చేందుకు ఆరాటపడతాం. అయితే తడబడతాం. మన పిచ్చా పాటీలో ప్రత్యామ్నాయ సంవాదాల వైపు మొగ్గు చూపుతాం. రాజకీయ పండితులు తెలివైన కథనాలు నివేదిస్తారు, అయితే పోరు పూర్తయిన తరువాతనే సుమా! అయితే ఇందుకు వారు విజేత ఎవరో నిర్ణయమవక ముందే క్రియాశీలంగా ప్రతిస్పందించవలసి ఉంటుంది. ఎవరు గెలుస్తారు లేదా గెలవరు అనే విషయమై నిరాకరించదగిన, ఆంగీకార యోగ్యమైన అభిప్రాయాలను సేకరించవలసి ఉంటుంది. ఆఖరుకు'నేను ముందే చెప్పలేదా?' అంటూ తమ సర్వజ్ఞతను సగర్వంగా ప్రదర్శిస్తారు!

ఎన్నిక ఫలితాలు వెలువడిన తరువాత ఎవరు గెలిచారు అనే విషయం ఆధారంగా పాత్రికేయులు తాము ముందే తయారు చేసుకున్న కథనాలలో విజేత కనుగుణమైనదానిని ఎంపిక చేసుకుంటారు. డోనాల్డ్ ట్రంప్ గెలిచినట్లయితే అమెరికాకు అధికారికంగా, అనధికారికంగా వలస వచ్చిన, వస్తున్న వారు, ముఖ్యంగా మెక్సికన్ల పట్ల కఠిన వైఖరితో కూడిన విధానాన్ని అనుసరించాలన్న వాదన కారణంగా ఆయన విజయం సాధించారని తప్పక వక్కాణిస్తారు. ట్రంప్ ఓడిపోయారనుకోండి. అందుకు అధిక సంఖ్యాక వర్గం %-% శ్వేత జాతీయులు%-% వారే కారకులు అవుతారు. మిన్నెసోటా, మోంటానా లాంటి రాష్ట్రాల ఓటర్లు వలసల వ్యతిరేక వైఖరిని పట్టించుకోకపోవడమే కారణమవుతుంది. ఇంతకూ ఆ రాష్ట్రాల వారు చూసిన, చూస్తున్న మెక్సికన్లు వెండితెరపై కనిపించేవారు మాత్రమే. మరి వారు హాలీవుడ్ నటుడు క్లింట్ ఈస్ట్‌వుడ్‌కు సరిపోలరు కదా.

కమలా హారిస్ గెలవడం జరిగితే అందుకు ప్రధాన కారకులు నల్ల జాతివారే (ఆఫ్రికన్ అమెరికన్లు). అందునా ఒప్రాహ్ విన్ ఫ్రే, మిషెల్ ఒబామా లాంటి ప్రముఖ ఆఫ్రికన్ అమెరికన్ ప్రముఖులు ఆమె పక్షం వహించడమే కమలాహారిస్‌కు కలిసివచ్చింది. అయితే నల్ల జాతీయుల మద్దతులో మరో కోణాన్ని కూడా మనం చూడవలసి ఉంది. నల్ల జాతి పురుష ఓటర్లు ప్రభావశీలమైన వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసంతో వ్యవహరిస్తూ, ఎటువంటి సవాళ్లనైనా సదా సమర్థంగా ఎదుర్కోగల ధీర ఒక అగ్రగామిగా ఉండడాన్ని ఇష్టపడరు. సరే, కమలా హారిస్ కూడా ఒక నల్ల జాతీయురాలే అనివారు భావించరు. మరి డోనాల్డ్ ట్రంప్ తన ప్రత్యర్థి గురించి నిరంతరం ఘోషిస్తోంది ఇదే కదా!

ఎన్నికల ప్రచారంలో ప్రధానాంశంగా ఉన్న గర్భస్రావం విషయాన్ని చూద్దాం. ప్రతిష్ఠాత్మక అధ్యక్ష పదవికి తమ అభ్యర్థిగా కమలా హారిస్‌ను ఎంచుకున్న డెమొక్రాట్లలో అత్యధికులు గర్భ స్రావాన్ని చట్టబద్ధం చేయాలని వాదిస్తున్నారు. అయితే దీనివల్ల మహిళలకు, తగినంత మంది పురుషులకు మాత్రమే ప్రయోజనముంటుంది. కమలాహారిస్ గెలిచినపక్షంలో అందుకు కారణం అమెరికన్లలో కనీసం సగం మంది మహిళలు కావడమే. పిల్లలను కనే వయస్సుదాటిన వారు సైతం గర్భస్రావాన్ని చట్టబద్ధం చేయాలని పట్టుబడుతున్నారు. వీరంతా 1970ల నాటి రో వెర్సెస్ వేడ్ కేసులో గర్భస్రావం అనుకూల తీర్పుకు పోరాడినవారే. ఆ తీర్పు విషయంలో డోనాల్డ్ ట్రంప్ వైఖరి సానుకూలంగా లేదు.

కమలా హారిస్ గెలిచిన పక్షంలో కచ్చితంగా ఒక కారణం అందుకు ప్రధానంగా దోహదం చేస్తుంది: ఆమె తన భావాలు, అభిప్రాయాలను, అనుసరించబోయే విధానాలను ప్రశాంతంగా, ఎటువంటి తడబాటు లేకుండా స్పష్టంగా విశదంగా చెప్పడమే, సందేహం లేదు. అయితే ఓడిపోయిన పక్షంలో ఆమె వివరణలు, విధానాలు, నినాదాలు ఏవీ హాంబర్గర్, హాట్ డాగ్ స్టాండ్ (అమెరికాలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లు, స్నాక్స్ క్యాంటీన్‌లు)ల లోనివారిని ఎటువంటి ఉద్వేగాలకు లోనుచేయదు. ఆ రాజకీయ పరిణామాన్ని పట్టించుకోవడంపై వారు శ్రద్ధ చూపరు. విజితురాలుపై వారిలో ఎటువంటి సానుభూతి జనించదు. మహిళా ఓటర్లలో అత్యధికులు తన పక్షానే ఉన్నారని కమలా హారిస్ భావిస్తున్నారేమో కానీ శక్తిమంతుడైన డోనాల్డ్ జాన్ ట్రంప్ తమ సమక్షంలో నిలబడినప్పుడు వారిలో ఎంత మంది ఆయను అనురాగ దృక్కులతో చూస్తారో ఆమెకు తెలుసా?

డోనాల్డ్ ట్రంప్ ఓడిపోయిన పక్షంలో




కారణమేమవుతుంది? ఆయన తన రాజకీయ ప్రత్యర్థులను తరచు తీవ్రంగా విమర్శిస్తుండడం, వలసవచ్చినవారిని దూషించడమేబీ అంతే కాదు, తీవ్ర శిక్షలకు అర్హమైన మహాపరాధాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఎన్నో కేసులు ఉండడం కూడా. అంతేనా? ఎన్నికల ప్రచారానికి ఓటర్లు సమకూర్చిన నిధుల నుంచి ఒక సెక్స్ వర్కర్‌కు, తన ప్రతిష్ఠను కాపాడుకునే నిమిత్తం చెల్లింపులు జరిపారన్న తీవ్ర అప్రతిష్ఠను మూటగట్టుకోవడమూ ఆయన ఓటమికి దారితీసిందని చెప్పడం అనివార్యమవుతుంది. ట్రంప్ గెలిచారే అనుకోండి అప్పుడు ఆయన ఒక శక్తిశాలి పురుషపుంగవుడు కావడమేనని తప్పక చెప్పుతారు. మహిళల కంటే పురుషులనే ఎక్కువగా ఆకట్టుకునే వ్యక్తిత్వ వైనాలు ఆయనలో బాగా ఉన్నాయని ఘోషిస్తారు.

డోనాల్డ్ ట్రంప్ మళ్లీ శ్వేత సౌధం (అమెరికా అధ్యక్షుని అధికార నివాసం) ఆసామీ అయితే అందుకు తోడ్పడిన కారణం ఆయన అధ్యక్ష పదవీ కాలం (2017%-%21)లో ద్రవ్యోల్బణం తక్కువగా ఉండడమే. అలాగే నిరుద్యోగిత స్వల్ప స్థాయిలో ఉండడమే. అయితే ట్రంప్ పదవీకాలం ఆఖరులో ద్రవ్యోల్బణమూ పెరిగింది, నిరుద్యోగిత సైతం పెచ్చరిల్లింది. అయినా అందుకు ట్రంప్‌ను మీరు తప్పుపట్టలేరు. ఎందుకని? కోవిడ్ విలయాన్ని గుర్తు చేసుకోండి. ట్రంప్ హయాంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉన్నట్టు కన్పించడానికి కారణమేమిటో ఆయనకు తక్షణ పూర్వం అధ్యక్షుడుగా ఉన్న బరాక్ ఒబామా ఇలా చెప్పారు: 'జార్జి బుష్ చిందరవందర చేసిన ఆర్థిక వ్యవస్థను తాను బాగు చేసి దాన్ని మళ్లీ శీఘ్ర పురోగతి బాటలోకి తీసుకువెళ్లడమే'. కనుక దేశ ఆర్థిక వ్యవస్థను మళ్లీ శక్తిమంతం చేసిన ఘనత నిస్సందేహంగా డెమొక్రాట్లదేనని ఒబామా ఘంటాపథంగా అన్నారు.

దిగుమతులపై అత్యధిక స్థాయిలో సుంకాలు విధించడానికి తాను వెనుకాడనని ట్రంప్ ఇప్పుడు గట్టిగా చెప్పుతున్నారు. అమెరికన్ల ఉద్యోగాలను కాపాడేందుకు ఈ చర్య తప్పనిసరి అని ఆయన వాదిస్తున్నారు. ట్రంప్ ప్రతిపాదిత సుంకాలు ఎవరూ ఎప్పుడూ కలలో కూడా కనీవినీ ఎరుగని స్థాయిలో హెచ్చుగా ఉన్నాయి. ట్రంప్ సరళంగా తన విధానాన్ని ప్రతిపాదిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థను పీడిస్తున్న సమస్యలు అన్నిటినీ మటుమాయం చేసే అఖండ పరిష్కారమది. కమలా హారిస్ సైతం ఆర్థిక వ్యవస్థను మళ్లీ చక్కదిద్దేందుకు తన ప్రణాళికలను వివరిస్తున్నారు. ఆమె ఎన్నో అంకెలు ఏకరువు పెడుతున్నారు. నోబెల్ ఆర్థిక పురస్కార గ్రహీతలు (అమెరికాలో వీరి సంఖ్య తక్కువేమీ కాదు సుమా!) ఆమె ఆలోచనలు, ప్రతిపాదనలను ప్రశంసిస్తున్నారు. అయితే అసాధారణ మేధావంతుల, హాస్యదాయక రేఖా చిత్రకథలు చదివి ఆనందించేవారి ప్రపంచాలు పూర్తిగా భిన్నమైనవి. అవి పరస్పరం చాలా సుదూరమైనవి మరి.

డోనాల్డ్ ట్రంప్‌ను కమలా హారిస్ ఓడించిన పక్షంలో ఆమె ప్రతిపాదించిన ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానానికి ఆ ప్రతిష్ఠ దక్కుతుంది. ఆమె ఎటువంటి శాఖా చంక్రమణం చేయకుండా ఆ ఓటర్లకు నివేదించిన విధానమది. మరి డోనాల్డ్ ట్రంప్ ఫిలడెల్ఫియా టౌన్ హాల్‌లో తన విధానాలను వివరించిన తీరు పూర్తిగా భిన్నమైనది. వ్యాపారవేత్తగా డోనాల్డ్ ట్రంప్ దివాళా, ఇతర వ్యాపార సంబంధిత చట్టాలను ఉపయోగించుకున్న తీరుతెన్నులపై ఆక్షేపణలు, అభ్యంతరాలు తక్కువేమీ కాదు. అయినప్పటికీ సామాన్య అమెరికన్ పౌరుడు (సిఎన్ఎన్ చర్చలు లేదా 60 మినిట్స్ లేదా అటువంటి టీవీ కార్యక్రమాలను వీక్షించే సమయం లేని శ్రమజీవి) ఒకటే మాట చెప్పుతాడు: 'దేశ సమస్యలను ఎలా పరిష్కరించాలో ట్రంప్‌కు తెలుసు'.

ముస్లింలను తన పక్షానికి తిప్పుకోవడం ట్రంప్‌కు కష్టమేకావచ్చుకాని పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ చర్యలను ఆయన ఎట్టి పరిస్థితులలోను పూర్తిగా అనుమతిస్తారన్న విషయమై యూదు ఓటర్లకు ఎటువంటి సందేహం లేదు. ఈ విషయంలో ట్రంప్‌పై వారికి పూర్తి భరోసా ఉన్నది. అమెరికా విదేశాంగ విధానానికి సంబంధించిన ఈ కీలక అంశంపై కమలా హారిస్ నిక్కచ్చిగా, అస్పష్టంగా మాట్లాడడం లేదు. ఈ విషయంలో ట్రంప్‌దే పైచేయి. పాలస్తీనా సంక్షోభంపై డెమొక్రాట్లు ద్వంద్వ నీతితో వ్యవహరించడాన్ని ముస్లింలు నిరసిస్తున్నారు. కమలా హారిస్ గెలిచినప్పటికీ ముస్లింలు ఆమెకు మద్దతునిచ్చారని భావించనవసరం లేదు. కాకపోతే ఆమెను, ట్రంప్ కంటే తక్కువ హానికరమైన నేతగా చూస్తున్నారని అర్థం చేసుకోవాలి.

మొత్తం మీద 2024 అమెరికా అధ్యక్ష పదవి ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్, డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ మధ్య తీవ్ర పోటీ ఉందని, ఎవరు విజేత అవుతారన్నది అసందిగ్ధంగా చెప్పలేమని రాజకీయ పండితులు, ఓటర్ల అభిప్రాయాలు విశ్లేషించే నిపుణులు ఏకీభవిస్తున్నారు. సంభావ్య విజేత గురించి పాత్రికేయులు ముందుగా తయారు చేసుకున్న కథనాలు ఈ ఏకాభిప్రాయం ప్రాతిపదికనే ఉన్నాయి. అంతిమ ఫలితం వెలువడిన వెన్వెంటనే వాస్తవ విజేతకు అనుగుణమైనవి ప్రచురితమవుతాయి. నెలల తరబడి తాము తదేక దీక్షతో ఎన్నికల ప్రచార తీరుతెన్నులు, ప్రజల ప్రతిస్పందనల విషయమై తమ నిశిత పరిశీలనను అవి ప్రతిబింబిస్తున్నాయని పాత్రికేయులు చెప్పుతారు. అయితే ప్రజాభిప్రాయం మారిపోయి, గెలిచిన అభ్యర్థి స్వల్ప మెజారిటీతో కాకుండా భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన పక్షంలో ఓటర్ల అభిప్రాయాల విశ్లేషణ నిపుణులు, పాత్రికేయులు తమ వాదనలు, మార్చుకోవలసి ఉంటుంది. తాము పొరపడ్డామని ఒప్పుకోవడం అనివార్యమవుతుంది.